The First Telugu Bi-weekly in Andhra Desa. The only Telugu Newspaper
for H. E. H. The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు దక్కన్

Golconda Patrika. Hyderabad, Dn.

సంఘటము ౭ { శా. శ. ౧౮౫౪ అంగీరసనామ సం॥ జ్యేష్ఠ శు॥ ౪ బుధవారము 7-6-32 { సంచిక ౧౦

డాక్టర్ అంబేడ్కరుగారు

—

వారి హైదరాబాదు రాక

—

లండనులో సమావేశమై యుండిన రెండవ రౌండుటేబిలు కాన్ఫరెన్సు సంగ ప్రఖ్యాతివహించిన డాక్టరు అంబేడ్కరుగారు ఇటీవల హైద్రాబాదునకు దయచేయుచున్నారని కొన్నిపత్రికలలోను, దయచేసిరని మరికొన్నిటిలోను, రానేలేదని కొన్నిపత్రికలలోను ప్రకటింపబడియుండెను. ఇప్పటికి వచ్చినారని కొందరును, రాలేదనికొందరును, అనుచున్నారు. బహుశః రాలేదన్న సంగతియే యథార్థమై యుండవచ్చును. “ఇదిగో పులి యంటే, అదిగో తోక,, యనుట మానవస్వభావము కనుక కొందరు రానేవచ్చిరనిరి. కొందరు శామాజగూడెములో ప్రభుత్వమువారి “అతిథిగృహము” న నున్నారనిరి. ఈవార్తలను కల్పించినవారు, దానికిసంబంధించిన తర్కవితర్కములను సృష్టించిరి. ఇవియంతయు “చార్మినారా గప్పాలు,, క్రింగికిడిగి వారు రానేలేదను తీర్మానమును సమర్థించినవి.

ఉద్దేశమేమి?

డాక్టరుగారు రాజకీయ వేత్తలు, బ్రిటీషుహిందూదేశమున భవిష్యత్కాలమున ఎట్టిరాజ్యాంగము ఏర్పడవలయునని? దానిలో నిమ్నజాతులకు ఎట్టిప్రాతినిధ్య ముండవలయును-,,అనువి షయములే కదా డాక్టరుగారికి సంబంధించినవి. బ్రిటిషు ఇండియాలోని పత్రికలలోని వార్తలు మేముచూచినంతవరకు ఏకుచూపు చున్నవనగా డాక్టరుగారు నిమ్నజాతులవారికి ప్రత్యేక నియోజకవర్గములు కావలయుననుచున్నారు. కాంగ్రెసువారును, నిమ్నజాతినాయకులగు తదితరులును సంయుక్త నియోజకవర్గము లుండవలయు ననుచున్నారు. ఇదియే భేదము. కనుక డాక్టరుగారు తమయభిప్రాయమును నిమ్నజాతులవారితో నొప్పింపజేయ దలచి యుందురు. అదియైనను బ్రిటిషు ఇండియాలోని నిమ్నజాతుల వారితో సంప్రతించి వారిని తనపక్షమున చేర్చుకొనిన ఉపయోగముగాని, కేవల దేశీయ రాజ్యమగు హైద్రాబాదు రాజ్యములోని నిమ్నజాతులవారి వలన వారి యభిప్రాయము బడయగలరు. ఏదోవిధముగ యత్నించి యిచ్చటి నిమ్నజాతి నాయకులతో ప్రత్యేకనియోజకవర్గము తేసంచివని అనిపింపదలచిరా? అట్లనిపించిన కలుగులాభ మేది? ఇచ్చటి వారి యభిప్రాయమునా పార్లమెంటువారు గమనించునది? ఇచ్చటి వారి కోరికలకు, తీర్మానములకు, ఎట్టివ్యాఖ్యలు గలవు? హైదరాబాదుకు వచ్చి శ్రమచేసి అక్కరకురాని కార్యము చేయుటకు డాక్టరు అంబేడుకరువంటి బుద్ధికుశలత వ్యక్తి ఏలసిద్ధపడును? ఇక్కడికివచ్చుటకు బదులు బ్రిటిషుయిండియాలోని వివిధప్రాంతములలోనికి బోయి నిమ్నజాతి సోదరులను తనపక్షమునకు దిప్పుకొనినచో ఎంతోఉపయోగము ఆయనకును ఆయనను నమ్ముకొనిన పక్షమువారికిని కలుగగలదు!

పిలువని పేరంటమా?

వారుతమకార్యమునకై వచ్చుటలేదు. కాని ఇచ్చటినిమ్నజాతి సోదరులు తమసోదరు నాహ్వానించి, రాజకీయేతరములగు విషయములు వారివల్ల వినెరుగదలచి యాహ్వానించి యుందురా? నిమ్నజాత్యుద్ధరణ మునకే ఇచ్చటనున్న పెద్దసంస్థ ఆది హిందూ సాంఘిక సేవాసమితి (Audi Hindu Social Service League) ఈసమితి పక్షమున వారినాహ్వానించినట్లు కానరాదు. మరియొక సంస్థ అరుంధతీయుల సంఘము. వారును ఆహ్వానించినట్లు తోచదు. పోనిండు వ్యక్తులెవరైన బిలచియుందురా? ఆదిహిందూ నాయకులగు భాగ్యరెడ్డిగారు వారితో తమకెట్టి సంబంధము లేదని ఇటీవల పత్రికాముఖమున చాటినారు. అంతే కాదు, వారి ఉద్యమమునకు తాము విముఖులుగానున్నట్లు కూడ వక్కాణించినారు. సికింద్రాబాదులోని నిమ్నజాతి సోదరుల సంఘమువారుగాని ఆదిహిందూ ప్రముఖులుగాని డాక్టరుగారిని పిలచినట్లు కాన్పించదు అట్లయినచో డాక్టరుగారిరాక పిలువని పేరంటమా?

అట్లనగూడదు

వారినెవరో ఆహ్వానించి యుందురు! ఎవరును పిలువనిది క్రొత్తస్థలమునకు రౌండుటేబిలు కాన్ఫరెన్సునకు ప్రతినిధిగా పోయిన యొకమహాశయుడు_ గాంధీగారికి దురద్దేశముల నారోపించిన శూరాగ్రేసరుడు__ అతని రాజకీయములతో ఏమాత్రము సంబంధములేని ఈరాజ్యమునకు, రాజధానికి ఎట్లు వచ్చును? ఇటీవల మన ప్రభుత్వాధికారులు నిమ్నజాతుల విషయములో ప్రత్యేకశ్రద్ధ వహించుచున్నారని పత్రికాముఖమున దెలిసినది. గౌలీపురము దర్వాజావద్ద నున్నయొక ఆదిద్రావిడ విద్యాసంఘ పాఠశాలకు సనదాల్యాంగ మంత్రిగారును విద్యాశాఖాధ్యక్షులును, వెళ్లి చాలప్రోత్సహించినట్లు తెలియుచున్నది. ఇదిచాల సంతోషదాయకమగు విషయము. ఇంతేకాదు, మన రహబరెదక్కన్ పత్రికయందు ఆదిహిందువుల పక్షమున కొన్నిలేఖలు ప్రకటింపబడుచున్నవి. ఇది యునుగాక ఆదిద్రావిడ విద్యాసంఘము అనుదానిలో ఒకకార్యదర్శితప్ప మిగిలిన ముఖ్యాధికారులు మహమ్మదీయ సోదరులట! ఎట్లైననేమి? స్థానికపత్రికలకు ప్రభుత్వాధికారులకు, మహమ్మదీయ సోదరులకు, ఇటీవల ఆదిహిందూ సోదరుల యభివృద్ధికై శ్రద్ధహెచ్చినట్లు కాన్పించుచున్నది. కనుక వీరు ఆదిహిందూనాయకులగు అంబేడ్కరుగారి నాహ్వానించి యుందురేమో, యోంచిదే! ఆదిహిందువుల దాస్యవిముక్తి యగుట అత్యవసరము. హిందూసోదరుల చిత్తవృత్తిలో మార్పు నిమ్నజాతిసోదరుల అభ్యుదయము చేకూరుగాక!

—

అఖిలభారత స్వదేశీదినము

దేశమందంతట సభలు—ప్రచారము
పండిత మదనమోహన మాలవ్యాగారి
యుద్బోధనము

కాశీ, మే ౧౦.—

అఖిలభారత స్వదేశీ దినోత్సవముల సందర్భమున గత రాత్రి టౌను హాలులో జరిగిన మహాసభలో సుప్రసిద్ధ దేశభక్తులగు పండిత మదనమోహన మాలవ్యాగారు యిట్లు చెప్పిరి

మొదట మనము మన ప్రజలకు అన్నము పెట్టవలెను. ఇతర దేశవాణిజ్యముల ఎడల మనకు ద్వేషభావముండరాదు,

దేశముయొక్క ఆర్థికస్వాతంత్ర్యమును బడయుటకుగాను ప్రజలు స్వదేశీ వ్రతము బూనవలెనని పండితుడు ప్రజలను వేడుకొనెను.

వివిధ రాజకీయాభిప్రాయములుగల వారు సభలో మాట్లాడిరి.

గోవింద మాలవ్యాగారు.

గత రౌండు టేబిలు సభకు తండ్రిగారి అంతరంగిక కార్యదర్శిగా పోయియుండిన పండిత గోవింద మాలవ్యాగారు బ్రిటిషు వస్తువుల నే కొనుము అను ఉద్యమమును ప్రారంభించుటచేత బ్రిటిషు ప్రజలకు కల్గిన లాభములను వివరించిరి.

సభ జరుగుటకు పూర్వము గాంధిమహాత్ముని చిత్రపటముతోడ, జాతీయపతాకముతోడను నగరము నందలి ప్రధాన రాజమార్గముల గుండ నూరేగిరి. ఊరేగింపులోను, సభలోను చాలమంది స్త్రీలు పాల్గొనిరి.

స్థిరమగు స్వదేశీబాజారు

చౌకులో పండిత మదనమోహన మాలవ్యాగారు స్థిరమైన స్వదేశీ బజారును స్థాపించిరి.

నాగపూరులో రాష్ట్రీయసభ
౨౧౭ మందిని అరెస్టుచేయుట

నాగపూరు, జూన ౧:—

నాగపూరులో రాష్ట్రీయసభ జరిగినప్పుడు సభ సందర్భమున ౨౧౭ మందిని అరెస్టుచేసిరి. వీరిలో ౧౭ మందికి రెండు మాసముల కఠినశిక్ష వేయబడెను. ౯౮ మందిని వదలివేసిరి. తక్కినవారిని జూను ౪ వ తేదీ వరకును రిమాండులో నుంచిరి.

ఆర్. యస్. పండిట్‌పై క్రొత్తకేసు

చెరసాలా నిబంధనల
నుల్లంఘించినందులకు

అలహాబాదు, మే ౩౦:—

శాసనోల్లంఘనమునందు పాల్గొనినందులకు అలహాబాదుజిల్లా చెరసాలలో కారాగారశిక్ష ననుభవించుచున్న ఆర్. యస్. పండిట్ గారిపై కొన్ని చెరసాలానిబంధనల నుల్లంఘించినందులకు క్రొత్త కేసు పెట్టబడవచ్చునని తెలియుచున్నది.

అహమ్మదాబాదు మునిసిపాలిటీనుండి
సంజాయిషీ

అహమ్మదాబాదు, మే ౩౦:—

౧౯౩౧ సం జులై ౭ తారీఖున గాంధిమహాత్ముడు అహమ్మదాబాదు మునిసిపాలిటీ భవనముపై జాతీయపతాకమును ప్రతిష్ఠించియుండెను అనమయమున వతీర్మానమును ప్రతిపాదించుచు గాంధిగారు పతాకము నెగురవేసిరి. ఆతీర్మానమును తమకందజేయవలెనని జిల్లా మేజస్ట్రేటు మునిసిపాలిటీవారిని కోరిరి. మునిసిపలు కార్యాలయములో చారిత్ర పరికరములమీద కాంగ్రెసు ముద్రవేసినందుకును జాతీయపతాకము యొక్క రంగులుతెగిలి నచిత్తడబ్బాలను వీధులలో నుంచినందులకును ఆయన మునిసిపాలిటీ వారిని సంజాయిషీ అడిగిరి.

దక్కానుండి వెడలిపోవలసిన దని
ఉత్తరువు

దక్కా, మే ౩౦:—

జిల్లా హిందూసభా కార్యదర్శియగు ధనంజయరాయగారును మీర్జాఅబ్దుల్ కాదర్ సర్దారు గారును మే ౧౭ తారీఖున సాంఘిక కలహములను గూర్చి వదంతులు ప్రబలజేసినందుకు అరెస్టుచేయబడిరి వీరు నిన్న విడుదల చేయబడిరికాని రెండుమాసములవరకు దక్కాలోనికి ప్రవేశింపరాదని మీర్జా అబ్దుల్ కాదర్ సర్దారుగారు ఉత్తరువు చేయబడిరి.

బొంబాయి అల్లరులు

పురుషోత్తమ దాసుగారిని కొట్టిన
మహమ్మదీయుని వివరములు

బొంబాయి, జూను ౧:—

ఇతని పేరు ఖాదిరుఅలిఖా. ఇతడు రా సంవత్సరముల నుండి కోల్మాన్ హాల్లో అంజుమానియిస్లా మతిహాశాలలో ఉపాధ్యాయుడుగా నున్నాడు. ఇతనిని జామీనుమీద విడుదలచేసిరి. ఇతనికి మతిస్థిమితము లేదని కొందరు తెలిపిరి.

శాంతిస్థాపన సంఘము గారి తీర్మానము
చర్యను నిరసించుట

నిన్న సాయంత్రము శాంతిస్థాపన సంఘమువారి సభ జరిగినది ఒక మహమ్మదీయుడు సర్ పురుషోత్తందాసుగారిని కొట్టుట చాల అక్రమమని సభవారు తీర్మానించిరి

సర్ సులేమానుగారి ప్రకటన

సర్ పురుషోత్తందాసుగారిని కొట్టిన మహమ్మదీయుని చర్యను బొంబాయి మహమ్మదీయ ప్రజలంతా నిరసించుచున్నారు. ఇట్టి చర్యలు మహమ్మదీయుల కేవలము విరుద్ధము. ఈ అల్లరులకు కారకులు హిందువులు మహమ్మదీయులును స్నేహభావము కలిగియుండవలెనని కోరుచున్నారు" అని మహమ్మదీయ సమాధ్యక్షుడగు సర్ సులేమాన్ కాశిమిథాగారు నేడు ప్రకటించిరి

నిన్న సాయంకాలము ఒక పఠాను రెండు కత్తులతో ఒక లారీ (బాగయు) మూడు కత్తులు తీసుకొని వెళ్లుచుండగా పోలీసువారు అరెస్టుచేసిరి. వానికి ఒక నెల కఠినశిక్ష వేయబడెను.

కృపాణమును ధరించిన యొక సిక్కునకు ఒకనెల కఠినశిక్షయును నూరు రూపాయలు జుల్మానాయును వేయబడెను. కృపాణములను ధరించుటకు సిక్కులకు హక్కుకలదని న్యాయవాదివాదించెను. కాని మేజస్ట్రేటు వింతకు సిక్కులు కృపాణములను ధరించరాదని నిషేధ ఉత్తరువు చేసెను.

రక్తపు డాగులుగల కత్తులను పట్టుకొని యున్నందుకు అరెస్టు చేయబడిన ఒక మహమ్మదీయునకు ఆరుమాసముల శిక్ష వేయబడెను.

౩౦ మంది మహమ్మదీయులను ౭ గురు హిందువులను రిమాండులో నుంచిరి

ముగురిని వదలివేసిరి

మే నెల ౧౫ న దీని బాజారుల రామచంద్ర అను హిందువును హత్యచేసి సాలగ అలిమహమ్మదు వాలీబక్షు పేరను మరియిద్దరు మహమ్మదీయులపైనను సెక్షను ౩౦౨ ౧౧౪ ౧౪౯ ౧౫౦ పీనల్‌కోడు సెక్షనుల క్రింద కేసు చేయబడెను

నేడు ౫ గురికి గాయములు తగిలినవి.

నేడు ముగ్గురు హత్యగావింపబడిరి వీరిలో యిద్దరికి యిదివరకే గాయములు తగిలెను. నేడు వీరిద్దరును ఆసుపత్రిలో చనిపోయిరి ఒక మార్వాడీని నేడు అతని యింటిలోనే ఎవరో గొంతునొక్కి చంపిరి నేడు వీరి కొట్లాటలో నెవరును చావలేదు

లాహోరులో హత్యకేసు

లాహోరులో ౭ గురు మహమ్మదీయులు తుకసీరాం అను వర్తకుని చంపిరి ఆయన కిష్మీరి మార్కెట్లో దుకాణము పెట్టుకొని యుండెను అచటలో మహమ్మదీయులు హెచ్చుగా నున్నారు ఈ ౭ మందిలో యిద్దరిని విడలివేసిరి. తక్కిన ౫ గురుపై సెషన్సుకు కమిటుచేసిరి

(ప్ర. ప్రె)

లోథియన్ కమిటీనివేదికా ప్రకటనము

—— ○○○ ——

సార్వజనికమగు ఓటింగుహక్కును సంఘమువారు నిరాకరించుట

తాంబే, చింతామణి, భకేల్ గారలు ప్రత్యేక నివేదిక వ్రాయుట

మైనారిటీ వెళ్లినవారిలో 100 కి 27 మందికి మాత్రమే ఓటింగు అధికారముండును

విద్యావతులగు స్త్రీలకు ఓటింగు అధికార మివ్వబడినది

లోథియన్ ప్రభువుగారి అధ్యక్షతను నడచినట్టి ఇండియన్ ఫ్రాంచైజ్ కమిటీవారి నివేదిక నేడు భారతదేశమునందు, ఆంగ్లదేశమునందు ఏకకాలమున ప్రచురింపబడినది. మొదటిసంపుటములో గల అసలు నివేదిక ౨౭౪ పేజీలు కలదు. వివిధ సభ్యులును తమకు తోచినవిషయములను అందు వ్రాసిరి. శ్రీ యస్. బి. తాంబే, సి. వై. చింతామణి, బకేల్ గారలు తమ యభిప్రాయభేదములను వివరించుచు ప్రత్యేకనివేదిక వ్రాసిరి.

సార్వజనిక వోటింగుహక్కు నివ్వ వలను పడదని సంఘమువారు నివేదికలో కారణసహితముగా వివరించుచున్నారు. ఇది డైరెక్టు ఎన్నికలను గ్రూప్ ఎన్నికలనుగూడ సంఘమువారు సిఫారసు చేయుటలేదు. ఈసంఘమువారి సలహాలప్రకారము వివిధరాష్ట్రములలో నీక్రిందిప్రకారము ప్రజలు ఎన్నికాధికారము గలిగియుందురు. మద్రాసు రాజధాని జనాభాలో ఎన్నికాధికారము గలవారు నూటికి ౧౫.౫ మంది యుందురు. మైనారిటీ వెళ్లిన ప్రజలలో ఎన్నికాధికారము కలవారు నూటికి ౨౮ వంతులుందురు. ఇతర రాష్ట్రములలో నీక్రిందివిధముగానుండును. బొంబాయి మొత్తము జనాభాలో నూటికి ౧౭.౫ మైనారిటీ వెళ్లినవారిలో నూటికి ౩౮.౫; బెంగాల్ మొత్తము జనాభాలో నూటికి ౧౪ మైనారిటీ వెళ్లినవారిలో ౪౧.౮; సంయుక్త రాష్ట్రములలో మొత్తము జనాభాలో నూటికి ౧౫.౫, మైనారిటీ వెళ్లినవారిలో నూటికి ౨౮.౭; పంజాబులో మొత్తము జనాభాలో నూటికి ౧౧.౯, మైనారిటీ వెళ్లినవారిలో నూటికి ౨౪.౧; బీహారు ఒరిస్సాలో మొత్తము జనాభాలో నూటికి ౭.౩; మైనారిటీ వెళ్లినవారిలో నూటికి ౧౭.౯; మధ్యరాష్ట్రములు మొత్తము జనాభాలో నూటికి ౧౦.౫, మైనారిటీ వెళ్లినవారిలో నూటికి ౨౫.౮; వాయువ్యసరిహద్దురాష్ట్రములు మొత్తము జనాభాలో నూటికి ౯.౯; మైనారిటీ వెళ్లినవారిలో నూటికి ౨౨.౧; యావద్భారతదేశమునకు మొత్తము జనాభాలో నూటికి ౧౪.౧ మైనారిటీ వెళ్లినవారిలో నూటికి ౨౭.౩. ఆస్తిపై నాధారపడని యోగ్యతలుగాక అప్పర్ ప్రైమరీ చదివిన పురుషులకును, అక్షరాస్యులగు స్త్రీలకును ఎన్నికాధికారము లివ్వబడినవి. కమిటీవారిసలహాల ననుసరించి ఆస్తిపై నాధారపడుయోగ్యతలుగల వారిభార్యలకు వోటింగు అధికారము లివ్వబడినవి. మద్రాసు, బొంబాయి, బెంగాలు, సంయుక్తరాష్ట్రములు, అసాములలో ఐగురు పురుషులకొక స్త్రీయు, పంజాబు, మధ్యరాష్ట్రములలో నేగురు పురుషులకొక స్త్రీయు, బీహారు అండ్ ఒరిస్సాలో ౯ మంది పురుషుల కొకస్త్రీయు ఎన్నికాధికారములు గలిగియుందురు. శాసన సభలో స్త్రీ ప్రాతినిధ్యము విషయమై, స్త్రీలు పురుషులు కల పట్టణ, జనపదనియోజకవర్గములలో స్త్రీలకు స్థానములను ప్రత్యేకించుపద్ధతిని సంఘమువారు అభిమానించుచున్నారు.

వ్యవసాయదారుల ప్రాతినిధ్యమునుగూర్చి బొంబాయి, బెంగాలు రాష్ట్రములలో స్థానములు ప్రత్యేకింపబడవలెననియు, మద్రాసులో ౬, ఒరిస్సా బీహారు, అసాములలో ౪ సంయుక్తరాష్ట్రములలోను, పంజాబులోను ౩, మధ్యరాష్ట్రములలో ౨ స్థానములు ప్రత్యేకింపబడవలెననియు సంఘమువారు తెలుపుచున్నారు.

ఇంక నిమ్నజాతుల ప్రాతినిధ్యము విషయమై ఈజాతికి ప్రత్యేక ప్రాతినిధ్యముండవలెనా, లేక సంయుక్త నియోజకవర్గము లుండవలెనా యను విషయము ఈసంఘమువారి విచారణక్రిందికి రాలేదు. కాని మద్రాసు, బొంబాయి, సెంట్రల్ ప్రావిన్సులలో గ్రామ నౌకరుల యోగ్యతలను అనుసరింపవలెననియు, జనాభాలో నూటికి ౧౦ మందికైన వోటింగుహక్కు లిచ్చునట్లు ప్రయత్నములు సలుపవలెననియు సంఘమువారు తలచుచున్నారు.

కార్మికులకు, పరిశ్రమలకు, భూస్వాములకు విశ్వవిద్యాలయములకు ప్రస్తుతమున్న ప్రాతినిధ్యముంచుటకు అంగీకరింపబడినది.

శాసన సభలలో కొందరు ప్రవీణులు నియమింపబడుదురు. ఈప్రవీణులు వోటింగు బలమును వృద్ధిచేయుటకు గాక శాసనసభవారికి తగిన సలహానిచ్చుటకుందురు.

అనేక సభ్యులు గల నియోజకవర్గములనుసరించి, ఒక్క సభ్యుడు గల నియోజకవర్గములను గురించి చెప్పుచు చాల సంఘములకు ప్రత్యేకనియోజకవర్గము లేర్పరుపబడుచున్నవి. గాన యిట్లు విభజింపబడిన నియోజకవర్గములు ఒక్క సభ్యుని కలవిగానుండవలెను. సంయుక్త నియోజకవర్గము లేర్పరచి, కొన్ని స్థానములు ప్రత్యేకించుపద్ధతి ననుసరించుచో చాలమంది సభ్యులు గలవిగా నుండవలెను. అనేక సభ్యులుండు నియోజకవర్గములలో ఒక్కొకవోటరుకు ఎంతమంది సభ్యులున్నారో అన్నివోట్లుండవలెను.

రాష్ట్రములలో రెండవ శాసనసభలను స్థాపించు విషయమై సంఘమువారు నిశ్చితముగా సలహానొసంగుట చేయలేదు.

భారత శాసనసభకు ఎన్నికాధికారములను గూర్చి చెప్పుచు ప్రస్తుతము రాష్ట్రీయ శాసనసభలకు గల ఎన్నికాధికారములే ఫెడరల్ శాసనసభకుగూడ నుండవలెనని తలచుచున్నారు. ఇదిగాక స్త్రీలకు, పురుషులకు విద్యయందు నాధారపడు యోగ్యతలుకూడ నుండవలెనని వ్రాయుచున్నారు. స్త్రీల ఎన్నికాధికారముల విషయమై సర్ మహమ్మద్ యాకూబ్ గారు ప్రత్యేకముగా కొన్ని వాక్యములను వ్రాయుచున్నారు. స్త్రీలకు ప్రత్యేక యోగ్యత లుండరాదని ఆయన తలచుచున్నాడు. కనీసపు విద్యాయోగ్యతలును, భర్తకువోటున్నచో భార్యకూడ వోటుండవలెననియు చేయబడిన సలహా స్త్రీలకు అవమానకరమని ఆయన తలచుచున్నాడు.

రాష్ట్రీయశాసనసభలలో కార్మికుల ప్రాతినిధ్యమునుగూర్చి సంఘమువారు చేసిన సలహా మొదలు [illegible] బట్లర్ గారు అసమ్మతి తెలుపుచున్నారు.

రాష్ట్రీయ, ఫెడరల్ శాసనసభలలో భూస్వాములకు సిఫారసు చేయబడిన ప్రాతినిధ్యము అసంతృప్తికరముగానున్నదని సర్ [illegible] బహద్దూర్ [illegible] తలచుచున్నారు.

మహమ్మదీయ సభ్యులు ప్రత్యేకముగా నొకచిన్న [illegible] వ్రాయుచు ఒక సంఘమువారు ఆధిక్యత [illegible] తక్కువగాను [illegible] స్థానములను ప్రత్యేకించవలెనని తెలుపుచున్నారు. ప్రత్యేకనియోజకవర్గ ప్రాతినిధ్యము గల వివిధసంఘముల [illegible] కు ఆటంకము కలుగరాదని వారు తలచుచున్నారు.

పెద్దపట్టణములలో మైనారిటీ వెళ్లినవారికి ప్రాతినిధ్యమిచ్చు విషయమున కూలిని సంపాదించుకొనగలుగు యోగ్యతాపత్రములను చార్జియు అధిక సంఖ్యాకులుచేయు సిఫారసుతో మేజర్ మిల్నరుగారు ఏకీభవించకున్నారు.

పెద్ద పట్టణములలో మైనారిటీ వెళ్లినవారికి ఎన్నికాధికారమిచ్చుటకూడదని శ్రీమతి సుబ్బరాయను [illegible] స్త్రీనియోజకవర్గములు నిర్మించకూడదని ఆమె చింతించుచు స్త్రీలకు సాంఘిక నియోజకవర్గము లేర్పడరాదని తలచుచున్నది.

నిమ్నజాతుల విషయమై డా॥ అంబేద్కరు గారు దీర్ఘముగా వ్రాయుచున్నారు. నిమ్నజాతుల విభజనగూర్చియు ఆ విషయమై సంఘము వారు చెప్పిన లెక్కలనుగూర్చియు ఆయన అభ్యంతరము చెప్పుచున్నారు.

తాంబే, చింతామణి బకేల్ గారలు మెజారిటీ వారి యభిప్రాయములతో భేదించుచు ప్రత్యేక నివేదిక వ్రాయుచున్నారు. మైనారిటీ వెళ్లినవారికందరికి వోటింగు అధికారమిచ్చుటకు [illegible] వోటింగు అధికార మిచ్చివేయవలెనను విషయమును రాష్ట్రీయ ప్రాంతైన పద్ధతులను [illegible], స్త్రీ

ప్రాతినిధ్యము, నిమ్నజాతులవిషయము, చిన్న పైన రీతిని విషయము, ప్రత్యేక శ్రేయములనుగూర్చియు, ఫెడరల్ శాసనసభ విషయమును వీరు శ్రీ దాక్షిణ్యాయము సూచించుచున్నారు.

ఈ వ్యతిరేకాభిప్రాయమునకు కమిటీవారు ప్రత్యుత్తరమిచ్చుచు కొద్దిగా వ్రాయుచున్నారు.

రిపోర్టు సంగ్రహము

బ్రిటిషుఇండియాలో ప్రకృతమున్న ౭౦ లక్షల వోటర్ల సంఖ్యను ౩౬౦ లక్షలకు వృద్ధిచేయుటయే యీ మధ్యనే ప్రకటితమైన లోథియన్ కమిటీవారి ముఖ్యమైన సిఫారసు

ఉపోద్ఘాతము

రౌండు టేబిలు సభ ఫ్రాంచైజీ కమిటీ సిఫారసు ననుసరించి బ్రిటిషు ప్రధానామాత్యుడీ కమిటీ నేర్పరచినట్లు ఉపోద్ఘాతమున తెలుపబడినది

అల్పసంఖ్యాకుల సమస్య పరిష్కారము గానందున, కమిటీవారు శాసనసభలలో స్థానవిభజన విచారణ నెను దొరకొనలేదు. కమిటీవారు చాల వరకు సమగ్రమైన నివేదిక తయారుచేసినారు. వోటుహక్కు, స్త్రీ ప్రాతినిధ్యము, కార్మిక ప్రాతినిధ్యము. ఇవన్నియు వివరముగా చర్చింపబడినవి

వయస్సువచ్చిన వారికెల్ల వోటు, నిరాకరింపబడుట

మొదటి ప్రకరణములో బ్రిటిషు ప్రధానామాత్యుని లేఖార్థము వివరింపబడినది. రెండవదానిలో వయసు వచ్చినవారికెల్ల వోటు నీయవలెనను ప్రతిపాదన చర్చింపబడినది. ఈ ప్రతిపాదన కనుకూలమైన సంగతులు లేకపోలేదు, ప్రతివారికిని సమానమైన హోదానిచ్చును. హిందూదేశ ప్రజలలో అనేక తెగలకును భిన్నభావములు గల్గును. ప్రత్యేకపు వోటుహక్కుల సృష్టి వలన మూడవది, కానివయసు వచ్చినవారికెల్ల వోటునిచ్చుట ప్రకృతము హిందూదేశ పరిస్థితులకు అనుకూలము. దీనివలన జనులకు ఉద్యోగులు తగినంత మందిలేరు ఎన్నికలు సరిగా జరుగుటలేదని, ఎన్నికలు పైకి జరుగుచున్నవి కాని అనుభవము తోచుటకు ప్రజలు ఇంతియే. మొదటనే ప్రతినిధులు, రాజకీయ విద్య ప్రజలకు తక్కువగా నుండుట పోలీసులు తగినంతమంది లేకపోవుట అనగా దేశములో పోలీసు సిబ్బంది ఒక లక్ష ౯౫ వేలు. ఈ రామారావు కమీషను నివేదిక ప్రకారము వోటర్లు వోటిచ్చునప్పుడు దేశములో ౨౦౦ లక్షల వోటర్లు దాఖలుచేయ బడును. స్త్రీలవలన మరొకదిక్కు, వారికి ప్రత్యేకం పోలింగు స్టేషను లుండవలెనని ఎలుతెచ్చుకొని ఏర్పాటు చేయబడినను. స్త్రీ వోటర్లను చూచు స్త్రీల సిబ్బంది చాలావలయును ఇది అసాధ్యము. వయసువచ్చిన వారికెల్ల వోటిచ్చుచో ౧౦ కోట్ల వోటర్లు రెండు శాసనసభలకు వేర్వేరు అభ్యర్థులకు వోట్లిచ్చుటకు సౌకర్యము కల్పింపవలసియుండును. రాష్ట్ర ప్రభుత్వము లన్నియును, రాష్ట్రీయ ఫ్రాంచైజీ కమిటీ లన్నియును వయసువచ్చిన వారికెల్ల వోటివ్వవలెనను ప్రతిపాదనను నిరాకరించినవి. జనసంఖ్యలో ఐదవ భాగమునకు మించి వోటు హక్కునీయ రాదని కోరియున్నవి.

నిర్వాచకులకుండవలసిన అర్హతలు హిందూదేశమునకు సరిపడునది

కేవలము జనప్రతినిధిత్వము కేవల సంఖ్యాబాహుళ్య మీదేశ మున ప్రతిమానము ఎక్కడ కూడ ప్రపంచములో ప్రజాప్రతినిధి పాలన కింతమంది వోటర్లు లేరు. అమెరికా సంయుక్త రాష్ట్రములలో కూడ ౫.౩ కోట్లు మాత్రమే గలరు. జర్మను రిపబ్లికు లో బ్రిటిషు ఇండియాలో ౨౭.౭ కోట్లమంది జనులు గలరు. ఇందులో నూటికి ౮ మంది మాత్రమే అక్షరాస్యులు, ప్రాతినిధ్యము నకు తెలిసినవారుగారు. కాని చదువురానివారి మనోవృత్తి వింతచిత్రమైయుండును. తమకుండకలుగువారి సంబంధించిన విషయములను గూర్చి తెలివితోవారు వోటునీయజాలరు. సింహళద్వీపమున నొక తూరిగా వయసువచ్చిన వారికెల్ల వోటీయబడినది కాని వున నాప్రభుత్వ ప్రతినిధి గారి కమిటీవారు విచారించిరి కానిసింహళద్వీపము జనులు ౫౦ లక్షలు మాత్రమే నూటికి ౭౦ మంది అక్షరాస్యులు, కులవర్గ భేదములంత దృఢముగాలేవు. ఉద్యోగుల కు యొక్క దహూరా గలదు అందువలన సింహళము ప్రధమము ఈదేశమునకు పోల్చదగని కమిటీవారు తలంచిరి.

మూడవ ప్రకరణమున యుక్తవయస్కుల కందరికి వోట్లనిచ్చుట సాధ్యముకానేకాదని ఆలోచించిరి. ఒకటి, పరోక్షపు ఎన్నికలలో యుక్తవయస్కులందరును పాల్గొనుట. ఇది ఈజిప్టు, టర్కీ, ఇరాకు, సిరియా మొదలు ప్రదేశములలో గలది. అచట జనములయు చిన్నవర్గములుగా విభజింపబడును. ఒక్కొక వర్గములు ఒక్కొకనిని యెన్నుకొనును. వారుతిరిగి శాసనసభలకు ప్రతినిధుల నెన్నుకొనదరు. దీనికి అక్షేపణ యేమనగా ప్రకృతమున్న పరోక్షపు యెన్నికలు ఎగిరిపోవును. ఇది అగ్రహా కారణమగును. ఈపద్ధతి వలన రాజ్యాంగమునకు శక్తి చేకూరుటకు బదులు బలహీనత కలుగవచ్చును.

రెండవది వయసు వచ్చిన పెద్దవారికెల్ల వోటిచ్చుట. ముప్పది యేండ్ల మధ్యవయస్కులైనట్లు ౭౩ కోట్ల వోటర్లయ్యెదరు.

మూడవది పట్టణములలో యుక్తవయస్కులకు వోటు ఇచ్చుటవలన గ్రామీణులకు పట్నవాసులు వారికి లేనిపోని వ్యత్యాసము పొసగును.

నాల్గవది కుటుంబమునకొక్కొక వోటు నిచ్చుట. దీనిప్రకారము ౫ కోట్లమంది వోటర్లు ౦డు. వీరిలో అత్యధికులు పురుషులుగా నుందురు.

ఐదవ స్థానిక సంస్థల ద్వారా పరోక్షపు ఎన్నికలు. ఇదికూడా నాల్గవ దానివలెనే వ్యక్తులు గాం మధ్యకాలములో మూర్తి సంస్కరణముల కాలములో ఇది అమలులో నుండెను గాని ఫల ప్రదము గాలేదు.

ప్రకృతము వోటర్లజాబితాలో చదువువచ్చిన వారు చాలామంది వదలబడియున్నారు. ఇట్టి వోటర్లు అధికుల ప్రకృతమువారికన్న భిన్నముగా నున్నను, వారిప్పటివారికన్న ఎక్కువ తెలివితో వర్తింతురని తలంచుటకు వీలులేదు ప్రజాపాలనము హిందూదేశములో ఇప్పుడు గాంచనగునని శాసనసభలు ప్రజలకు నిజమైన ప్రతినిధులతో కూడియుండవలెను. కావున ఓటర్ల సంఖ్యను హెచ్చింపుదు స్వార్థిగా వయసువచ్చిన వారికెల్ల వోటిచ్చుట అసాధ్యము. కాని పరోక్షపు పద్ధతులవలన కష్టముయొక్కవగాని ఫలములేదు. అందువలన ప్రత్యక్షపు ఎన్నికల పద్ధతినే వోటర్ల సంఖ్య హెచ్చవలెనని కమిటీయాధారముమీద ప్రజా పాలనము నెలకొల్పవలెను.

వోటింగు హక్కులకుండవలసిన అర్హతలు

ప్రథమతః కమిటీవారు ఆలోచించిన విషయమేమనగా సంఘమునందువారు తమ కష్టనిష్ఠురములను తెలియజెప్పుకొనుటకై తగిన ప్రాతినిధ్యము శాసనసభలలో కలిగియుండవలెను. అందుకొరకై వారికుండవలసిన ప్రాతినిధ్యమునకు లోపములేకుండ యుండవలెను. కాబట్టి అట్టి ప్రయోజనము సిద్ధించుటకై వలయు వోటింగు హక్కు ఎవరెవరికి జనులకొసగవలయునో అంతవరకు ఒసంగబడవలెను. కాని ఏదో ఒక నిర్ణీతమైనదానిబట్టి నూటికెంతమందికి వోటింగు హక్కు ను ఒసంగవలయునో నిర్ణయించుట ప్రధానాంశము కాదు. ఆయా జనసంఘములను తగినంత ప్రాతినిధ్య ముంచుటకై వలయు సంతమందికి ఆయా సంఘములలో వోటింగుహక్కు నొసంగిన మొదల అట్టి వోటింగుహక్కుగలవారి సంఖ్యచాల మితముగా నున్నప్పటికిని తప్పా లేమియునులేదు.

రైతుజనసంఘముల విషయములో నాలోచింపుదము. ఒక్క రైతుయొక్క కుటుంబములోని యజమానికి వోటింగుహక్కు నొసంగిన మొదల. అతనికుటుంబమున కంతటికిని గల కష్టనిష్ఠురములను యోగక్షేమములను అతడే తెలియజేయగలడు. స్త్రీ వోటర్లు తమ మహిళాసంఘము తరపున ప్రతినిధులై యుండగలరు. కార్మికసంఘములు కార్మికజనుల తరపున ప్రతినిధులై వ్యవహరించగలరు. ఇదేరీతిగా నిమ్నజాతుల విషయములోగూడ కొందరికి వోటింగుహక్కు నియ్యవచ్చును. ఇదేరీతిగా భూస్వాములు మొదలగువారి వర్తకసంఘముల విషయములోనుగూడ చెప్పవచ్చును.

ఎన్నికదారులకుండు అర్హతా సర్వతో ముఖముగూర్చి రాష్ట్రీయ శాసనసభలకు వర్తించెడి విషయములు వివరింపబడినవి. ఆస్తిని కొలతగా తీసికొనుటయే వోటింగునకు ప్రధానార్హతయై యున్నది. ఈ విషయమును భారతదేశములో అందరును అంగీకరించెదరు.

వోటింగు అర్హతకుండవలసిన ఆస్తివసతు యొక్క ప్రమాణమును తగ్గించి యెక్కువమంది బీదకులు బీదలకుగూడ వోటింగుహక్కు ఏర్పాటుచేయవలసియున్నది

స్త్రీలలో చాలమందికి స్వంతఆస్తులు ఉండవు పురుషులలో కన్న వారిలో విద్యాసంస్కారము తక్కువ అందువలన స్త్రీలకు ప్రత్యేకార్హతలు కల్పించుటకును కమిటీవారి సలహాప్రకారము ఎన్నికదారుపట్టికలో చేయబడినంతమంది స్త్రీలు గాచూడగలరు.

రాష్ట్రపు క్రొత్త శాసనసభలయందలి సభ్యుల సంఖ్య ఇప్పుడున్న శాసనసభల సభ్యుల సంఖ్యకంటె రెండింతలు మూడింతలుగా నుండును. అయినప్పటికిని పైజెప్పిన వర్తకసంఘములు విశ్వవిద్యాలయములు మున్నగువానికి ఇప్పుడున్న ప్రతినిధుల సంఖ్యయే రాష్ట్రపు పెద్దశాసనసభలయందునుండ నుండగలదు. కనుక ఇప్పటికన్న నిజముగా స్వల్పాధికముగా నుండగలదు.

నిమ్నజాతులకు శాసనసభయందు ఎన్నిసభ్యత్వస్థానములుండవలయును వనునవిషయము యీకమిటీవారు నిర్ణయించవలసిన విషయముకాదు, కాని సదరు నిమ్నజాతుల జనసంఖ్యా ప్రమాణముమున్నగు వివరములను సేకరించి సమర్పించుకొనదగినది.

స్త్రీ వర్షోజ తీరువాయి

నిమ్నజాతులు

నిమ్నజాతు లెవరో నిర్ణయించిన తరువాత సూచింపబడిన యోగ్యతల ప్రకారము వారికి తగిన ఓటింగు అధికారము కలుగునా, లేనిచో ప్రత్యేక ప్రాతినిధ్య మొకటియుండవలెనాయని సంఘము వారు చాటించిరి. అస్పృశ్యులగువారు, దగ్గరకు రాజాలనివారు, దేవాలయములలో ప్రవేశింప జాలనివారు నిమ్నజాతులని సంఘమువారు నిర్ణయించినారు. వీరి సంఖ్యలవిషయమై యభిప్రాయ భేద మున్నదని చెప్పుచు, క్రొత్త ఓటర్ల పట్టిక తయారగువరకు నిమ్నజాతుల ఓట్లన్ని యో సరిగా నిర్ణయింపజాలమని వారు చెప్పుచున్నారు. ఒకరాష్ట్రములో తప్ప తక్కిన రాష్ట్రములలో 100 కి 10 వంతున నిమ్నజాతులకు ఓటింగు అధికార మియ్యవలెనని సంఘమువారు తలచుచున్నారు.

ఫెడరల్ శాసనసభ

ఈ శాసనసభ పరిపాలించవలసిన దే. చాలగొప్పది. జనాభా దాదాపు 34 కో వీనిలో కొన్ని సభ్యత్వస్థానములలో సంస్థానప్రతినిధు లుందురు. సెనేటుసభకు బ్రిటిష్ ఇండియా లోనివారు శాసనసభలద్వారా (సింగిల్ ట్రాన్సుఫరబిల్ ఓటుపద్ధతిని) సభ్యుల నెన్నుకొనవలెనని రౌండుటేబిలు సభయొక్క ఫెడరల్ స్ట్రక్చర్ కమిటీవారు చేసిన సలహాను యీ సంఘమువారు అంగీకరించుచున్నారు.

ప్రస్తుతము భారతశాసన సభకు ఓటర్లు 11,40,000 మాత్రముగానే యున్నారు. ఇదిచాల తక్కువని సంఘమువారు తలచుచున్నారు. కాని రాష్ట్రీయ శాసనసభలకున్న యోగ్యతలను ఫెడరల్ శాసనసభలకుగూడ నేర్పరుపవలెనను సలహాను మూడు కారణములకుగాను ఈ సంఘము వారు నిరాకరించుచున్నారు. రాష్ట్రీయ శాసనసభలకు ప్రస్తుతమున్న యోగ్యతలు మాత్రమే గాక స్త్రీలకు పురుషులకు ప్రత్యేకముగు విద్యా యోగ్యతలనుబట్టియు నిమ్నజాతులకు కొన్ని ప్రత్యేక యోగ్యతలను బట్టియు మొత్తము 71,00,000 నుండి 85,00,000 వరకు హెచ్చించునట్లు యేర్పరుపవలెనని సంఘమువారు తలచుచున్నారు

కాని ప్రతిరాష్ట్రీయ శాసనసభయు ఫెడరల్ శాసనసభకు (అసెంబ్లీ) ఒకస్త్రీని ఎన్నుకొనవలెననియు, కార్మికులకు 8 స్థానములు ప్రత్యేకించవలెననియు, వాణిజ్యమునకును, భూస్వాములకును యిప్పటి ప్రాతినిధ్యమే యుంచవలెననియు సంఘమువారు తలచుచున్నారు. ఐరోపీయ వాణిజ్య ప్రతినిధులు క్రిందిశాసనసభకు నుండవలెనని సంఘమువారు తలచుచున్నారు. నివేదికయందు లోథియన్ ప్రభువుగారును 17 మంది సభ్యులును సంతకములు చేసినారు.

శ్రీయుత తాంబే చింతామణి భకేల్ గారలు ప్రత్యేక నివేదికను వ్రాసినారు. వీరి యభిప్రాయములను ఖండించుచు అధిక సంఖ్యాకులు ప్రత్యుత్తరము గూడ నిచ్చిరి.

శ్రీమతి సుబ్బరాయన్ సత్తి, సర్ మహమ్మద్ యాకూబ్, మిల్లరు, సర్ సుందరసింగు మజీథియా, ముగ్గురు మహమ్మదీయ సభ్యులు మేజరు మిల్నరు డాక్టరు అంబేద్ కరుగారలు కొన్నివిషయములను గూర్చి తమ భేదాభిప్రాయము తెలుపుచు వ్రాసినారు.

చింతామణి, తంబీ, భక్లేగార్ల భిన్నాభిప్రాయములు.

విచార సంఘసభ్యులలో చింతామణి, తంబీ, భక్లేగార్లు అధిక సంఖ్యాక సభ్యులలో నేకీభవింపజాలక భిన్నాభిప్రాయముల తెలుపుచు 18 పేజీల ప్రత్యేక నివేదికమును వ్రాసిరి. ఆందీ క్రింది యభిప్రాయమును దెల్పిరి. సంఘసభ్యు లందరును గూడ, సర్వజన ప్రాతినిధ్య సిద్ధాంతము నంగీకరించు టెంతయు సంతసదాయకమే. కాని వారా సిద్ధాంతము నమలుజరుపుట కంగీకరింపకపోవుట విచారకరము. అధమ మొక లక్షజనాభాగల పట్టణములందైనను, యుక్తవయస్సు వచ్చినవారికెల్ల వోటింగు అధికార మొసగు పద్ధతిని వెంటనే ఆచరణలోనికి దెలుపు టవసరము దేశమునం దంత యుగలసి ఇట్టిపట్టణము 30 మాత్రమేగలవు. ఇది కూడ వారి కంగీకారము గాకిచో రాజధాని నగరములందైనను అమలు జరుపవచ్చును ఇంతియగాక ప్రతి పది సంవత్సరములకును నియోజక వర్గమును విచాలమొనర్చి 30 సంవత్సరములు లోపలనే సర్వజనీన ప్రాతినిధ్య సిద్ధాంతమును పూర్తిగ నమలులోనికి దెచ్చునటుల భారత ప్రభుత్వ నిర్మాణశాసనమునం దేర్పరుపవలెను.

ఈ దేశమున కూలిపనిచేసి జీవించువారు నూటికి 20 కంటె తక్కువ యుండరు. కొన్నిరాష్ట్రములలో భూస్వామందుల కంటే, వ్యవసాయపు పాటకజనల సంఖ్యయే అధికము. రాష్ట్రీయ ప్రభుత్వములు గావించినసూచనలను వీరినిలెక్కలోనుండి వదలివేసెను, నియోజకుల పట్టీని తయారుచేయుటకు వరుసగా నారునెలలు ముందు నుండియు నెల1కి రు 10 లు తక్కువగాని కూలిని సంపాదించువారి కందరకును వోటింగు అధికారం నొసగవలెను. సామాన్య నిబంధనల ననుసరించి నియోజకులజాబి తాను తయారు చేసినప్పుడు, అందు వేర్వేరుకులముల జనసంఖ్యకును వానిలో గల వోటరుల సంఖ్యకును ఎక్కువ తారతమ్యమున్నయెడల అట్టి తారతమ్యమును తొలగించుటకు ప్రత్యేకముగు పద్ధతుల నాలోచింపవలెనని, నివేదికయందు సూచింపబడెను. వేర్వేరు కులముల కివిధముగ ప్రత్యేక నియోజకార్హతల నొసగుపద్ధతి యేమాత్రము నంగీకరింపజాలము.

భూమి కవులుదార్లతోపాటు సేద్యముచేయు ఇతర రైతులనుగూడ నియోజనాధికారములుండవలెను. బొంబాయిలో రు 8ల భూమిసిస్తు చెల్లించువానికి నియోజనాధికార మొసగవచ్చునని నివేదికలో సూచింపబడెను. దీనిని రు 6 లకు తగ్గింపవలెను. బొంబాయి నగరమున రు 60 లు ఇంటిఅద్దె చెల్లించువారికి నియోజనాధికార మొసగవలెనని నివేదికలో దెలుపబడెను. ఆసంఖ్యను రు 36 లకు తగ్గింపవలెను. గ్రామశేఖలలో పెన్షను గల, అవిభక్త కుటుంబదారు లందరకునుగూడ వోటింగు అధికారముండవలెను పంజాబులో హాజియతునున్న చెల్లించువారికందరకు నియోజకవర్గము నేర్పవలెను సాలీనా రు 400 ల ఆదాయము నచ్చు వారందరినిగూడ వోటరులుగ జేర్చుకొనవలెను.

స్త్రీల ప్రాతినిధ్యము విచారణసంఘము యెమడు సాధ్యమొసగిన స్త్రీలలో సధికభాగము ప్రత్యేకసాంఘిక నియోజకవర్గము లక్కరలేకనిదెలిపిరి కనుక ఒకవేళ ప్రత్యేకసాంఘిక నియోజకవర్గము లవలంబింపబడుచో స్త్రీలకు మాత్రము సిద్ధాంతమును వర్తింపజేయజాలరు.

బహుసభ్యత్వ నియోజకవర్గములు ఏకసభ్యత్వ వర్గములు

ప్రత్యేకసాంఘిక నియోజకవర్గముల మాకిష్టములేదు. కాని ఒకమానిరి జనసంఖ్యగల ప్రతి కులమునకు సంఘమునకు గూడ ప్రాతినిధ్యముండునటుల చూడవలెనని మా యాశయము ఈ దర్యమునకు అవసరమగు చోటులందెల్ల బహుళ ప్రాతినిధ్య నియోజకవర్గములపద్ధతివలన మాత్రమే సాధ్యమగును మదరాసులోని పుదెములలోనున్న బహుళప్రాతినిధ్య నియోజకవర్గముల పద్ధతిని నిలిపియుంచవలెనని దివాన్ మోచర్ల రామచంద్రరావుగారు గావించిన సూచనతో మేమేకీభవించుచున్నాము ఆరాష్ట్రమున ఏకప్రాతినిధ్య నియోజకవర్గముల పద్ధతిని ప్రవేశపెట్టుట మాకిష్టములేదు. బొంబాయిరాష్ట్ర విషయమునగూడ మేమీసూచననే గావించెదము. ప్రస్తుత మారాష్ట్రమున మహారాష్ట్రులకు కొన్నిస్థానములు ప్రత్యేకింపబడియున్నవి. మహారాష్ట్రులు కొన్ని జిల్లాలలో నితరులకంటె సత్యధికముగ నున్నారు మిగిలిన ప్రదేశములలోగూడ వారిసంఖ్య ఖలము గనేయున్నది నియోజకార్హతలు తగ్గింపబడినచో వారిసంఖ్య మరింత హెచ్చును. అందుచేవారికికమీద సభ్యత్వముల నేమాత్రము ప్రత్యేకింపరాదు.

రాష్ట్రములలో పెద్దలసభలు

రాష్ట్రములలో రెండవ శాసనసభ యుండరాదు. భావిభారత ప్రభుత్వ నిర్మాణమునుగురించి, జరుగుచున్న చర్చలజాడగా, నిరెండవశాసనసభలు, ప్రజాసామాన్యముచే నెన్నుకొనబడిన శాసనసభ చేయుపనుల నరికట్టుట కుద్దేశింపబడెనని వాని కనుకూలనుగుగా వాదించువారే అంగీకరించుచున్నారు. 1907 సం॥ అగష్టు 24 వ తేదిన భారతప్రభుత్వమువారు అప్పటి రాజకీయసంస్కరణల ప్రణాళికను తయారుచేయునందు విషయమును స్పష్టముగ నంగీకరించిరి. ఇదివరకే పన్నులభారముచే క్రుంగిపోవుచున్న ప్రజలపై మరింత భారము వేయుటతప్ప మరెట్టి ప్రయోజనమునుండదు. అందుచే రాష్ట్రములలో రెండుశాసన సభలనేర్పరుచు పద్ధతిని మేము పూర్తిగ నిరసించుచున్నాము.

శ్రీ లక్ష్మీవిలాస నాట్యమండలి గుంటూరు

గడచినరాత్రి వివేకవర్ధని నాటకశాలలో శ్రీ లక్ష్మీవిలాస నాట్యమండలి (గుంటూరు) వారు "సావిత్రి" యను నాటకమును ప్రదర్శించిరి. [illegible] సాహెబు గారి రాకకై [illegible] గంటలవరకు వేచియుండి నప్పటికిన్ని వారు [illegible] రాజాలకపోయియుండిరని [illegible] కొర్వ్యతేక [illegible] గంటలకు నాటకము ప్రారంభించిరి

[illegible] సా [illegible] మిస్ [illegible] గారు తన నటన కౌశల్యమును గనపరచి ప్రేక్షకులకు ఆనందమును గలుగజేసెను

మిస్ లీలాసమారియు [illegible] సరియైన [illegible]

యముని పాత్ర [illegible] తనపాత్రను సరిగ [illegible] నాటకప్రదర్శనము జయప్రదముగా ముగి [illegible]

గోలకొండ పత్రిక
ఆంగీరస నామ సం॥ర జ్యేష్ఠ బ॥౪
బుధవారము

రైతుమహాసభ

మహాఘనత వహించిన నిజాం ప్రభువులు రైతులయొక్క కష్టముల గుర్తెరిగి యీ సంవత్సరం ఆబీకిస్తులో నాలుగింట యొకభాగమును మాఫీ చేసినందులకై వారికి తమ కృతజ్ఞతను దెలుపుటకుగాను ఖమ్మంమెట్టు రైతులోక రైతు మహాసభను గావించిరి. ఈ రైతు మహాసభను జయప్రదముగా గావించినందులకు గోకినేపల్లి వాస్తవ్యు లెంతయు ప్రశంసనీయులు. ఈఖమ్మంమెట్టు తాలూకాయందు కొంత కాలమునుండి యొక రైతుసంఘ మేర్పడి బీదరైతుల విషయమై అభివందనీయముగా కృషి సలుపు చున్నదని దెలుపుటకు మా కెంతయు సంతసము కలుగుచున్నది. ఇటులే మన రాష్ట్రమంతటను రైతు సంఘము లేర్పడి రైతుల కష్టముల నివారించుటకై ఎక్కువగా పాటుపడెదరని ఆశించుచున్నాము.

ఈ మహాసభయొక్క కార్యక్రమము వేరొకచో ప్రచురించి యున్నాము. ఇందలి రెండవ మూడవ తీర్మానములు ముఖ్యముగా గమనింపవలసి యున్నవి. రెండవ తీర్మానము "ఇప్పుడుమాఫీ చేయబడియున్న నాల్గవవంతు ఆబీకిస్తు శాశ్వతముగా" మాఫీచేయ గోరుచున్నది. ఇప్పటిస్థితులజూచిన తగ్గిన ధరలు హెచ్చునటుల కనుపడుటలేదు. మీదు మిక్కిలి పంటలుగూడ అంత పుష్కలముగా పండుటయులేదు కావున దయామయులగు మన సర్కారువారు బీదరైతుల మొఱను తప్పక యాలకించి వారు కోరినట్లొనరింతురని ఆశించుచున్నాము. మూడవ తీర్మానము ఆలీజనాబ్ అవ్వల్ తాలూకాదారుగారిని సభకు అనుమతి నొసంగినందులకు అభినందించుచున్నది. ఇందులకై పైసభవారేగాక మేము గూడ వీరిని హృదయ పూర్వకముగా నభినందించుచున్నాము. ఏలనన ఇట్టిదే యొకజిల్లా హైద్రాబాదు నగరమందు నొనరించ నలయునని సర్కారువారి యనుమతి దొరకక తుదకు సర్వులును ఆశాభంగము కలిగినవారైరి. ఇట్టిస్థితిలో ధైర్యముతో పై తాలూకుదారుగారు ఈ సభయొక్క నిర్దోషిత్వమును గ్రహించి వెంటనే తమ కర్తవ్యము నొనరించి సంపులకు వీ రెంతేయు ప్రశంసనీయులు. ఇంతియగాక యీ తాలూకుదారు విషయమై మా కెంతయో మంచిసమాచారము తెలిసియున్నది. మొన్న మొన్ననే ఒరంగల్లునందు జరిగిన కాకతీయ మహాసభకు వీరొనరించిన సహాయము మెచ్చుకొనదగియున్నది, వీరు ఆంధ్రేతిహాసపరిశోధక మండలియందు నొకసభ్యులగుటకుకూడ తమ యనుమతి నొసంగినట్లు తెలియుచున్నది. ఇట్లే వీరుసర్కారు ఉద్యోగిస్తులై నప్పటికిని ముందుగూడ ప్రజాహిత సంస్థలకు ఎక్కువగా సహాయమొనరించెదరని ఆసించుచున్నాము. తదితర తాలూకాదార్లుగూడ వీరినిజూచి యీపాఠమును నేర్చుకొని తమ కర్తవ్యమును ప్రశంసాపాత్రముగా నొనరించెదరని మా ఆశయము.

విగ్రహనాశనము

ఘజనీ (అతనియాత్మకు శాంతియగుగాక) ఏనాడు విగ్రహములను పగులగొట్టి పిండిచేయుట మొదలుపెట్టెనో యేనాడు ఆలంగీరు చక్రవర్తి (అతనియాత్మకును శాంతియగుగాక) హిందూ పవిత్రవిగ్రహముల తనయింటిమెట్లుగా నిర్మించెనో యానాటి యసహనభావ మంతరించినదని యనుకొంటిమి. కాని సర్వప్రపంచమం దంతటను మతావేశము "పైనిండుట" మతము పైపిచ్చెత్తుట యాపిచ్చిచే ప్రతిపక్షుల తలలను పగులగొట్టుట లేక గురిపెట్టిసూటిగా పొడిచిచంపుట యివన్నియు మామూలగుచుండ నీ యావేశపుసైతాను మన భారత రాజ్యమందు నేక చక్రాధిపత్యము నిర్వక్రపరాక్రముతో నీ యిరువదవ శతాబ్దమందు రాజ్యము జేయుచున్నందులకు భారతీయులందరును దానికి దాసులై తమ ప్రాణములనే సుంకముగా సమర్పించుచున్నారు. ఈ మతపు"నిషా" కైపు కేవలము బ్రిటిషుయిండియాలో నున్నదనియు మనరాష్ట్రములో మ॥ ఘ॥ నిజాం ప్రభువుగారి చల్లనిపరిపాలనలో లేదనియు తలంచియుంటిమి. కాని యేమిచిత్రమో మొన్న శ్రీప్రభువుగారి ముఖ్యపట్టణమందే రెండు హిందూదేవతా విగ్రహములు పగులగొట్టుటయు ఆ ఘోరమగు నత్యాచారమును జేసిన లపోట్లు ఇంతవరకు దొరకకపోవుటయు చాల యాశ్చర్యము కలిగించుచున్నవి.

మనప్రభుత్వమువారు సర్కారీపైకముచేత నే క్రొత్తవిగ్రహములను స్థాపింతురనియు, నేటివరకు నెవరును రిపేరుచేయనట్టి ప్రాతగోడలనుగూడ రిపేరుచేయింతురన్నియు నేటివార్తలో వినవచ్చినది. మనప్రభుత్వమువారు హిందువుల మతము నకేయపకారమైనను నెంతటి ఆతురతతో వారిని సంతోషపెటుచున్నారో యీవిషయమును జూచిన మాకుమితిమీరిన యానందము కలుగుచున్నది

కాని హిందువుల కీపద్ధతికన్న విగ్రహముల పగులగొటిన బద్మాషులను గుర్తించివారికి కఠినమైన శిక్షయిచ్చిన నింకను సంతోషముకలుగును. ఈనాడు వీరుపట్టుపడకున్న నట్టి బద్మాషులకు జిల్లాలలోకూడ తమదౌర్జన్యములు చేయుటకు ధైర్యముకలుగును. మరియు ప్రభుత్వమువారికి ప్రతిపడవ ప్రాత దేవాలయములను క్రొత్తవానిని గా చేయుటకు ద్రవ్యము చాలకపోవచ్చును.

దక్కన్‌న్యూసు అనుపేరుగలవారు ఈ దురంతములను "నమస్తే" అని గోడలపై వ్రాసినవ్రాతనుబట్టి ఆర్యసమాజము వారిట్లుచేసి రేమో యను సందేహము కలుగునట్లుగా వార్తయిచ్చినారు ఆర్యసమాజమువారు నిక్కముగా నట్లు చేసినవారిని తప్పక మహాఘోరముగా శిక్షించవలెను. అట్లుకానిపక్షమున ఆర్యసమాజమువారు తమను నిందించువారివిషయమై చర్యపుచ్చుకొనవలెను.

త్వరలో ప్రభుత్వమువారును స్థానిక పోలీసు వారును నీ దురంతములకు కారకు లెవ్వరో ప్రజలకు తెలిపి హిందువులను శాంతింప జేయుదురని కోరుచున్నాము.

రైతు మహాజనసభ

కార్యక్రమము

గో॥ నేపల్లి —28-8-41

ఈదయము ౧౦॥ గం లకు ఆంధ్ర మాతృస్తవముచేయుచు వాయిద్యములతో గ్రామము వీధువీధులుతిరిగి నగరసంకీర్తన మొనర్చిరి సాయంత్ర ౧౦॥ ౪ లనుంచి అధ్యక్షుని ఊరేగింపుతో సహా మ॥ ఘ॥ వహించిన శ్రీ నైజాము ప్రభువుగారి ఛాయాపటమును జయజయధ్వనులతో సభామంటప మలంకరించిరి ౧౦॥ ౫ లకు సభారంభమైనది. శ్రీమహంకాళి జగన్నాథముగారు దైవప్రార్థనయు శ్రీమంత్రిప్రగడ వేంకటేశ్వరరావుగారు మాతృస్తవము శ్రీ వనం వెంకట నర్సింహారావుగారు రాజప్రశంసను చదివిసభికుల ఆనందపరచినారు. ఆహ్వాన సంఘాధ్యక్ష ఉపన్యాసానంతరము శ్రీ ఉన్నవ వెంకటరామయ్యగారు అధ్యక్షతపదవి స్వీకరించుటకు శ్రీ జీడికంటి రామారావుగారు తగియున్నారని ఉపపాదించ రైతు సంఘాధ్యక్షులగు శ్రీ మచ్చా కోటయ్యగారు ఆమోదించిరి. అధ్యక్షత పీఠ మలంకరించిన తనుపరి శ్రీ॥ చావా భద్రయ్యగారు స్వాగతపద్యముల వినిపించిరి అధ్యక్షకోపన్యాసాంతరము. ఈ క్రిందితీర్మానములు ప్రవేశపెట్టి ఆమోదింపబడెను.

తీర్మానములు

౧. దయామయులగు మ॥ ఘ॥ వహించిన మనప్రభువరేణ్యులు ఈసంవత్సరము వ్యవసాయకులకు పంటలులేకను ధరలులేకను డబ్బుపుట్టక దుస్తరకష్టముల పాలగుటను గమనించి విశేష ఔదార్యముతో ఆబీకిస్తులో నాల్గవవంతు పయికము సంపూర్ణముగా మాఫీఇచ్చి రైతుబిడ్డల పోషించినందులకు ఈసభవారు శ్రీవారికి హృదయపూర్వక కృతజ్ఞత వెల్లడించుచున్నారు.

ప్ర॥ ఊటుకూరు వెంకటరామారావుగారు.
ఆ॥ ఊటుకూరు లక్ష్మీనర్సింహారావుగారు.

౨. ధరలులేకయు పంటలు సరిగాపండకయు రైతు ఆర్థికస్థితి చాల హీనముగా నుండి శిస్తుచెల్లించుట బహుకష్టసాధ్యముగానున్నది కనుక ఇప్పుడు మాఫీచేసిన నాల్గవవంతు ఆబీకిస్తు శాశ్వతముగా మాఫీచేయుటకును. బావుల క్రింద సాగుచేయుభూములకు నీటి తీరువ తీసుకొనకుండను ఫర్మానుద్వారా ఉత్తరువు దయచేయగలందులకు శ్రీవారిని ఈ సభవారు ప్రార్థించుచున్నారు.

ప్ర॥ వనం వెంకటనర్సింహారావుగారు
ఆ॥ ఉన్నవ వెంకటరామయ్యగారు
ఆ॥ ఉప్పుగొండ్ల కోటయ్యగారు
ఆ॥ రావులపాటి సీతారామారావుగారు
ఆ॥ కొండపల్లి కోదండరామారావుగారు
ఆ॥ మచ్చా జగ్గయ్యగారు

౩. ఆలీజనాబు మౌల్వీ అబ్దుల్ బాసత్‌ఖాన్ అవ్వల్ తాలూకాదారు సా॥ గారికి ఈ సభ సమావేశమునకు అనుజ్ఞ ప్రసాదించినందున ఈ సభవారు నభినందించుచున్నారు.

ప్ర॥ ఉన్నవ వెంకటరామయ్యగారు
ఆ॥ చావా భద్రయ్యగారు
ఆ॥ రావులపాటి సీతారామారావుగారు
ఆ॥ ఊ॥ వెంకటరామారావుగారు

౪. ఈ తీర్మానములను మ॥ ఘ॥ వహించిన మనప్రభువరేణ్యుల కందచేయుటకు ఈ సభవారు అధ్యక్షమహాశయునకధికారమిచ్చుచున్నారు.

ప్ర॥ మంత్రిప్రగడ వేంకటేశ్వరరావుగారు
ఆ॥ చావా భద్రయ్యగారు

అధ్యక్షుని అంతోపన్యాసానంతరము శ్రీ॥ చావా భద్రయ్యగారు సభవారలకు కృతజ్ఞత తెలిపిరి, రాత్రి ౧౦॥౧౧ లకుసభ విరమించనయినది.

సభకు గువ్వలగూడెము, నేలకొండపల్లి, మేడేపల్లి, సుబ్రహ్మణ్యపల్లి, ముజ్జుగూడెము, వెంకటాపురము, పెనుబల్లి, కొనుమూరు, యడవెల్లి మొదలగు గ్రామములనుండి పలువురు విచ్చేసిరి. సుమారు మూడువందలమంది సభికుల కెటు

స్థానికవార్తలు

వనితాసంఘము

చాదరుఘాటు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు డగు సయ్యదు పీరుగారి గృహమున జూన్ నెల 3 తేదిన నొక సభజరిగెను పీరుగారిభార్య స్త్రీ విద్యనుగురించియు, నారి అభ్యుదయమును గురించియు మాట్లాడెను. ఫాతిమా బేగముగారు ఆమె వాక్కులను బలపరచెను. ఇంటిలో కూర్చుండియే బాలికలకు నౌకర్ల బాలికలకు ప్రాథమిక విద్యను గఱపి వారిని ప్రభుత్వ పాఠశాలలో జేర్పవలయుననెను. అందఱును యీ ఉద్యమమునకు సహాయపడవలసినదిగా కోరెను. అచ్చట గూడి యుండిన స్త్రీలు, యిక ముందు బాలికలవిద్యకై పాటుపడెదమని నుడివిరి. స్వల్ప ఫలహారములతో సభ ముగిసెను.

బెదరించి నేరమొనర్చుట

నాగోబాయి యను యువతి ఒక గ్రామమునుండి తనగృహమునకు పోవుచుండ లక్ష్మణయను వాడు ఆమెను చంపెదనని బెదరించి ఆమెవంటిమీది సుమారు రు. ౧,౫౦౦ లు విలువగల నగలను తీసుకొనిపోయెనని నాందేడునుండి పైవార్త తెలియవచ్చెను. ఆమె స్వగృహము చేరినదే పోలీసువారికి జరిగిన యుదంతము నివేదించెను. వెంటనే పోలీసువారు వానినిపట్టుకొని ఖాయిన్ పా మునసఫ్‌గారివద్దకు విచారణకు గొంపోయిరి.

హాజ్ యాత్రికులు

జూన్ ౮ వ తేదిన హాజ్‌యాత్రికులు కరాచి నుండి బొంబాయి చేరుదురనియు అచ్చటినుండి అదేరాత్రి హైద్రాబాదునకు బయలు దేరనున్నారనియు వారలనాయకునిద్వారా తెలియవచ్చెను.

ప్రొ॥ అబ్దుల్ మక్తాదిరుగారు

వీరు ఇరాకు మొదలగు పుణ్యక్షేత్రములకు యాత్రార్థమై పోయియుండిరి. వీరు ఆదివారము హైద్రాబాదుకు వచ్చెదరని తెలియవచ్చెను.

పీపిల్స్ ధర్మవైద్యశాల

డి. యఫ్. డిసోజగారు యీ వైద్యశాలను తొమ్మిది సంవత్సరములగా జరుపుచున్నారు. ప్రయివేటుగా నడుపబడుచున్న వైద్యశాలలో ఉచితముగా చికిత్స నొనరించు టరుదు. బీదలకు ముఖ్యముగా ౫౦ రవార్థములకు లోనగు మధ్య తరగతివారలకు ఉచితముగా చికిత్సనొనర్చుట యీ వైద్యశాల ముఖ్యోద్దేశము వ్యాధిగ్రస్తులై ద్రవ్యకొఱత గలిగినట్టిప్రజలు యీవైద్యశాలవలన చికిత్స పొందగలరని తెలుసుకోవలయును. నెల ౧ కి రు. ౫౦౦ లు వ్యయమగుననియు ౨౦౦ మందిప్రజలకు సేవయొనర్పవచ్చుననియు, ఆ వైద్యశాలవారు తెలిపిరి. ధనవంతులగు ప్రజలు సదరు ధనసహాయమొనరించి దేశసేవకు పాల్పడవలయును.

స్త్రీల సంతాపము

గతశనివారము వివేకవర్ధని నాటకశాలలో స్త్రీలందఱుగూడి కీర్తిశేషులైన పండిత కేశవరావుగారి నిర్యాణమునకు తమ దుఃఖమును వెల్లడించిరి అన్ని మతముల వారు మత విభేదములేకుండా నచ్చట గూడిరి.

కొల్పుల యావశ్యకతను విచారించుటకు [illegible] వారు సివిలు కమిటీ నొకదానిని, మిలిటరీ కమిటీ నొకదానిని యేర్పరచినారు. [illegible] ఇద్దరు హిందువులు (ఒక [illegible]) ఒక ముసల్మాను గలరు సంస్థానములలోని [illegible] (బ్రిటిషుదొర అధ్యక్షుడుగా నుండవలెనని కోరుట.

పంజాబులో హిందూ ముసల్మానుల కలహము

కసాయిఖానాలను గూర్చి తగాదా 3 గురు ముసల్మానులు హతులగుట

సిమ్లా, జూను ౮.—

కర్నలు జిల్లాలో నుండిన అనుచిన్న పట్టణమున హిందువులు ముసల్మానులు కొట్లాడిరి. బక్రీదు పండుగ రోజులలోనే తగవు జరుగునట్లుండెను. అప్పుడు తప్పినది. ఇప్పుడు తీరినది. షియ్యాలకు సున్నీలకు వివాదము వచ్చి ఒక కసాయిఖానా పడగొట్టివేయబడెను. వారు తమ వివాదము సరిపెట్టుకొని కసాయిఖానాలను తిరిగి కట్టుట కారంభించిరి. దానిని కట్టరాదని ఇంజంక్షను ఉత్తరువు కొరకు హిందువులు సివిలుకోర్టులో దరఖాస్తు పెట్టిరి. దాని విచారణ జూను ౯ వ తేదికి వాయిదా వేయబడెను. ఈలోపుగా కసాయిఖానాల కట్టడము జరుగుచుండెను. హిందువులు జూను ౨ వ తేదిని పోయి, లాఠీలతో బావిలలో కట్టిన గోడను కొంత పగులగొట్టివేసిరి. ముగ్గురు ముసల్మానులు చంపివేయబడిరి. ౧౦ మందికి తీవ్రగాయములాయెను. హిందువులలో నెవ్వరికిని దెబ్బలుతగులలేదు. స్థానికాధికారులు వెంటనే పోలీసుసిబ్బందిని పంపించిరి. ఊరిలో ౧౪౪ సెక్షను క్రింద ఉత్తరువు ప్రకటింపబడెను. ఇప్పుడంతయు శాంతముగానున్నది. పోలీసు కమీషనరు డిప్యూటీ ఇనస్పెక్టరు అక్కటికి పోయియున్నారు.

దెబ్బలుతగిలిన వారి చికిత్సకు వెంటనే సదుపాయము చేయబడెను.

లోథియను కమిటీ నివేదిక

౪ వ పేజీ తరువాయి

ఇక చేతిపనులచే జీవించు చేతిపనివాండ్లకును భూమిఖామందులు కాకుండ సేద్యము చేయువారికిని మాత్రము ప్రాతినిధ్యము వోటింగుహక్కులను విస్తరించుట చాలదుష్కరమయ్యెను.

ఈ రీతిగా వోటింగుహక్కులను నిర్ణయించే మొదల, రాష్ట్రీయశాసనసభల ఎన్నికలకై వోటునీయగలవారు 3 కోట్ల 60 లక్షలమంది యుండగలరు.

దేశములో వ్యక్తతవచ్చిన పురుషులయొక్క మొత్తపుజనసంఖ్యలో నూటికి 43 4 మంది పురుషులకు రాష్ట్రీయశాసనసభా ప్రతినిధులను ఎన్నుకొనటకై ఓటింగుహక్కు ఏర్పడుచున్నది. మొత్తము స్త్రీజనసంఖ్యలో నూటికి 10,5 మందికి మాత్రము ఓటింగుహక్కు ఏర్పడుచున్నది.

రాష్ట్రీయ శాసనసభకు వోటింగు హక్కులు

ఆయారాష్ట్రములకు వేర్వేరు వోటింగు అర్హతా నిర్ణయవిధానము లేర్పరుపబడెను. మొత్తము జనసంఖ్యలో నూటికి ఎంతమందికి వోటింగుహక్కు ఆయారాష్ట్రములలో కలుగజేయబడెనో పరిశీలించినయెడల, అన్నిరాష్ట్రములలోను ఒక్కటే దామాషాయారీతిగా చెప్పుట కల్పింపబడలేదని తెలియగలదు.

బీహారు ఒరిస్సా రాష్ట్రముల విషయములో ఎన్నికదార్లసంఖ్య 9 రెట్లు హెచ్చునని యిచట సూచింపబడినది.

మిగిలిన రాష్ట్రములలో నూటికి 15 మందికి ఓటింగుహక్కు కలుగజేయబడినప్పటికిని బీహారు ఒరిస్సా రాష్ట్రములకంటె యితర రాష్ట్రములలో ఎన్నికదార్లసంఖ్య ఎక్కువగానే పెరిగెను. ఆస్తిప్రమాణమునుబట్టియే ఓటింగుహక్కును నిర్ణయించునెడల వేరువేరు రాష్ట్రములలో వేరువేరు ఆస్తిప్రమాణములను ఓటింగు అర్హతకై నిర్ణయించవలెను. బొంబాయి వంగ యుక్తపరగణాల మధ్యపరగణాలయందు ప్రజలు చెల్లిచెడి భూమిశిస్తులనుబట్టి ఆస్తిని నిర్ణయించవలెను కాని బెంగాలు బీహారులలో పర్మనెంటు సెటిల్మెంటు అమలులోనుండుటవలన మరొకవిధముగ నిర్ణయించవలెను

వ్యక్తతవచ్చిన స్త్రీ పురుష జనసంఖ్యను ఆధారముగా గైకొనియుండలేదు ఏదేశములో నైనను మొత్తము జనసంఖ్యలో సగమునకంటె ఎక్కువమందికి ఓటింగు హక్కు ఒసంగబడి యుండలేదు.

మద్రాసు రాజధాని

మద్రాసు రాజధానిలో ౭౪ లక్షల మందికి ఓటింగు హక్కును ఒసంగవచ్చునని కమిటీవారు సూచించియున్నారు మొత్తము జనసంఖ్యలో నూటికి ౧౫ మంది ఓటర్లుండగలరు పైజెప్పిన ౭౪ లక్షల ఓటర్లలో ౧౭ లక్షలమంది స్త్రీలు ఓటర్లుగ నుందురు అనగా మొత్తము ఓటర్లలో నూటికి ౨౩ మంది స్త్రీలుకలరు మద్రాసు గవర్నమెంటువారు ౬౫ లక్షల మందికి మాత్రమే ఓటింగు హక్కు నివ్వవచ్చునని సిఫారసు చేసిరి.

రాష్ట్రీయ శాసనసభకు నికరముగ ఉండవలసిన ఓటర్లకు అర్హత ప్రమాణములు ఇటీవల సవరింపబడిన మద్రాసు మ్యునిసిపాలిటి లోకలు బోర్డుల ఆక్టులో సూచింపబడిన ఓటింగు అర్హతప్రమాణములకే యైయున్నవి.

బొంబాయి రాజధాని

బొంబాయి రాజధానిలో 32 లక్షల మందికి ఓటింగుహక్కు ఉండవలసినదని కమిటీవారు సూచించిరి. అనగా నూటికి ౧౭ మందికి ఓటింగుహక్కు కలుగజేయబడినది. బొంబాయి ప్రభుత్వము వారు నూటికి ౧౩ మందిమాత్రమే ఉండవచ్చునని సిఫారసుచేసిరి. మొత్తము ఎన్నికదార్లలో బొంబాయిలో నూటికి ౩౦ మంది స్త్రీలుగానుందురు నగరవాసులలోగల ఓటర్లసంఖ్యకును గ్రామవాసులలోగల ఓటర్లసంఖ్యకును చాల తారతమ్యముండుటవలన అట్టితారతమ్యము తొలగించుటకు బొంబాయి ప్రభుత్వమువారు పూనుకొనటలేదు.

వంగరాష్ట్రము

వంగరాష్ట్రము విషయములో బెంగాలు ప్రభుత్వమువారు కమిటీవారికి విశేషముగ తోడ్పడలేను వ్యక్తతవచ్చినవారి కందరికి ఓటింగుహక్కును కలుగజేసి పరోక్షముగ ఎన్నికలను ఏర్పాటు చేయవలెనని సదరు రాష్ట్రీయ కమిటీవారు కోరియుండిరి.

నూటికి ౭౪ మందికి మాత్రమే ఓటింగుహక్కులు కలుగజేయవలెనన్న బెంగాలు గవర్నమెంటువారు నిబంధించిన దానివరకు కన్పించుటకులేదు పైజెప్పిన నూటికి ౭౪ మంది కైనను ఏవిధముగు ఓటింగు హక్కు నిర్ణయించవలెనో బెంగాలు ప్రభుత్వమువారు సూచించియుండలేదు.

సంయుక్త రాష్ట్రములు

ఈ రాష్ట్రములకు కమిటీవారు రెండుమార్గముల సందర్శించియుండిరి ౭౨ లక్షలకు ఓటింగు హక్కు కలుగజేయవచ్చునని సిఫారసుచేయుచున్నారు రాష్ట్రము ప్రభుత్వమువారు ౭౭ లక్షల మందికి ఓటింగుహక్కు కావలెనని కోరిరి ఓటింగు అర్హతలను ఏవిధముగ నిర్ణయించవలయునో రాష్ట్రీయ ప్రభుత్వమువారు సరిగా సూచించియుండిరి. ఆయాజిల్లాలను కమిటీవారు ఆమోదించుచున్నారు. కాని పైప్రకారముగ ఇతరరాష్ట్రములకంటె ఎక్కువ విద్యాసంస్కారము పురుషులకుండవలెనని కమిటీవారు సూచించుచున్నారు క్రొత్త ఎన్నికదార్ల పట్టికను తయారుచేసిన మొదల మొత్తపుజనసంఖ్యలో నూటికి ౧౬ మందికి ఓటింగుహక్కు లభించు మొత్తముమీద ౧౩౬ లక్షలమందికి ఓటింగు అర్హత ఏర్పడును

పంజాబురాష్ట్రము

పంజాబురాష్ట్రములో ౨౪ లక్షల మందికి ఓటింగు హక్కు ఉండవచ్చునని సూచింపబడినది. అనగా నూటికి ౧౩ మంది ఓటర్లుగానుందురు రాష్ట్రీయ ప్రభుత్వమువారు ౨౩ లక్షల ఓటర్లుండవచ్చునని రాష్ట్రీయకమిటీవారు ౨౭ లక్షల ఓటర్లు ఉండవచ్చునని సూచించియుండిరి పైజెప్పిన ౨౪ లక్షలఓటర్లలో ౪ లక్షల ఓటర్లు స్త్రీలుగా నుందురు ఎక్కువమంది స్త్రీలకును ఎక్కువమంది నిమ్నజాతులకును ఎక్కువమంది విద్యార్థులకును ఓటింగు అర్హతలను కలుగజేయుటవల్ల రాష్ట్రీయప్రభుత్వమువారు సూచించినదానికంటె కమిటీవారు సూచించిన సంఖ్య హెచ్చుగానున్నది.

బీహారు ఒరిస్సా

రాష్ట్రీయ ప్రభుత్వమువారు ౨౭ లక్షలమంది ఓటర్లు కావలెనని కోరిరి రాష్ట్రీయ కమిటీవారు ౧౭౪ లక్షలు ఓటర్లు కావలసినదని కోరిరి. ప్రస్తుతము మొత్తము జనసంఖ్యలో నూటికి ౧ గురు మాత్రమే ఓటింగు హక్కును కలిగియున్నారు. ఈ రాష్ట్రములో ౩౦ లక్షల మందికి ఓటింగు హక్కు నొసంగినయెడల పరిపాలనా సౌకర్యమునకు భంగము రాదని కమిటీవారు సూచించుచున్నారు. సంవత్సరమున ౬ అణాలు చౌకిదారీ పన్ను చెల్లించువారును, ౬ అణాల మ్యునిసిపలు పన్ను చెల్లించువారును ఓటింగు అర్హతను కలిగియుండవచ్చునని కమిటీవారు సూచించుచున్నారు. ఇకముందు కమిటీవారి సూచనల ప్రకారం 34 లక్షల ఓటర్లుండగలరు అనగా నూటికి ౧౦ మందికి ఓటింగు హక్కు ఏర్పడును. సదరు 3౪ లక్షలలో 3౪ లక్షల స్త్రీ ఓటర్లు ఉండగలరు.

మధ్యపరగణాలు

మధ్యపరగణాలలో యికముందు ౧౬ లక్షలు ఓటర్లుండవలెనని ప్రభుత్వమువారును ౧౭౪ లక్షలు ఓటర్లుండవలెనని రాష్ట్రీయ కమిటీవారు కోరియుండిరి ప్రభుత్వమువారి కోరికనే యీకమిటీవారు ఆమోదించుచున్నారు. స్త్రీవిషయములోను నిమ్నజాతుల విషయములోను ప్రత్యేక అర్హతలను నిర్ణయించవలెను. ప్రస్తుతము యీ రాష్ట్రములో నూటికి ఒకరు మాత్రమే ఓటింగు హక్కు కలిగియున్నారు.

అస్సాము

రాష్ట్రీయ ప్రభుత్వమువారు నూటికి ౧౦ మందికంటె ఎక్కువమంది ఓటింగుహక్కు అక్కరలేదని చెప్పిరి రాష్ట్రీయకమిటీవారు నూటికి ౧౫ మంది కంటె యెక్కువమందికి ఓటింగుహక్కు అక్కరలేదనిరి అస్సాములో రాకపోకల సౌకర్యములు లేనందునను జనసంఖ్య చెదరియుండుటను బట్టి ప్రత్యేకముగ నిర్ణయించియుండుటవల్లను యీ కమిటీవారు రాష్ట్రీయ ప్రభుత్వమువారి కోరికనే ఆమోదించుచున్నారు కాని స్త్రీలవిషయములో ప్రత్యేకార్హతలను విద్యాసంస్కార ప్రమాణమునే ఓటింగుహక్కు నొసగుటకై నియమించవలెను ఇకముందు అస్సాములో ౧౦ లక్షల మంది ఓటర్లుండగలరు అనగా నూటికి 3 మంది ఓటింగుహక్కుగలవారగుదురు. సదరు ౧౦ లక్షలలో ౨ లక్షలు స్త్రీఓటర్లు.

సరిహద్దురాష్ట్రములు

ఈ రాష్ట్రవిషయములో కమిటీవారు ఏవిధమైన సలహానివ్వుటలేదు ప్రస్తుతము నూటికి ౮ గురుకే ఓటింగుహక్కుగలదు. ఈ రాష్ట్రములో కార్మికులకు గాని నిమ్నజాతులకు గాని ప్రత్యేకప్రాతినిధ్య సౌకర్యము కలుగజేయ అవసరము లేదు, స్త్రీల విషయములో ఓటింగు హక్కు కలుగజేసినయెడల యీ రాష్ట్రములోని స్త్రీలు ఒప్పుకొనుటకు చాలాదుస్తరముగానుండును.

ఈరాష్ట్రమునకు ప్రత్యేక పద్ధతులు ఏమైన అవలంబించవలసియున్నవో లేవో, పార్లమెంటువారే తీర్మానించవలెనని యీకమిటీవారు సూచించుచున్నారు.

స్త్రీల ప్రాతినిధ్యము

౧౨ వ అధ్యాయములో సంఘమువారు స్త్రీల ప్రాతినిధ్యము విషయమై వివరించుచున్నారు. ప్రస్తుతము ఎన్నికాధికారముగల స్త్రీలు మద్రాసులో ౧౦౦ మంది పురుషులకు ౧ స్త్రీచొప్పునను, ఆసాములో ౧౪౮ మందిపురుషులకు ఒకస్త్రీ చొప్పునను ఉన్నారు, ఇంతవ్యత్యాసమును తీసివేయవలసినదనియు ఆంగ్లప్రభుత్వము మాత్రమును, (ఫ్రాంచైజు సబ్ కమిటీ వారును కోరిరి

౧౧ వ పేజీ చూడుము

పంజాబు రాజకీయ మహాసభా నిరోధము

సభ జరుగకుండ చేయుటకు అధికారుల ప్రయత్నములు

అధ్యక్షునియొక్కయు ఆహ్వానసంఘాధ్యక్షుని యొక్కయు అరెస్టులు

ఎమర్జెన్సీపవర్సు ఆర్డినెన్సుక్రింద అనేకులపై నోటీసులు

అమృతసరము జూన్ 8:—

అమృతసరమునందు జరుగుచున్న పంజాబు రాజకీయ మహాసభను జరుగకుండా చేయుటకు ప్రభుత్వమువారు నిశ్చయించిరి. ఈ నిశ్చయమునకు అనుగుణ్యముగా బయటి ఊళ్ల నుండి ప్రతినిధులును ప్రేక్షకులును వచ్చి అమృతసరములో చేరకుండా అధికారులు చేరసేనంత ప్రయత్నములనయు చేయుచున్నారు, టాక్సీలు, లారీలు నిలుపుస్థలములు, రైల్వే స్టేషనులు పోలీసులచే జాగ్రత్తగా కనిపెట్టబడియున్నవి. ఆ అవంది పోలీసువారి యత్నములోనికి సొత్తుగా తెలియుచున్నది. అసమయమున రింజుపక్షమువారును యొక్తుల యొక్తులు చేయుదురని యూహింపబడుచున్నది.

ఎమర్జెన్సీపవర్సు ఆర్డినెన్సు క్రింద చున్నిలాల్ శేఠియా అరెస్టుకాగా అయనస్థానే ఆహ్వానసంఘాధ్యక్షురాలుగా శ్రీమతి శ్రీమాదేవిగారు ఎన్నుకొనబడిరి

మార్గమునందు సభాధ్యక్షుని అరెస్టు

లాహోరు, జూన్ 8:—

అమృతసరములో జూన్ 4 తారీఖున జరుగనున్న పంజాబు రాజకీయసభకు అధ్యక్షులుగా ఎన్నుకొనబడిన శ్రీయుత ప్రొఫెసర్ రామదేవుగారు నేడు మధ్యాహ్నము లాహోరునుండి అమృతసరమునకు ఎక్స్‌ప్రెసు బండిలో వెళ్లుచుండగా స్టేషను ప్లాట్‌ఫారము మీద అపూర్వమైన పోలీసు ఏర్పాటులు చేయబడెను. రైలుస్టేషను ఎన్నుటకు కాలకొంత ముందుగనే పోలీసు సన్నాహముతో నున్నట్టియు, ప్లాట్‌ఫారమున్నట్టియు పోలీసులు స్టేషనులో గుంపులుగూడియుండిరి. కొందరితోను జేడీ ఎక్కుడ నుండేను నేను ఉదయము ఆచార్య రామదేవుగారు నోటీసును పుచ్చుకొనియుండిరి. ఆ నోటీసులో లాహోరు విడచి యెక్కటికిని అయన పోరదని ఆజ్ఞాపించబడెను. ఈ ఉత్తర్వును ఉల్లంఘించి ఆచార్యులవారు రాగా లాహోరునకు 12 మైళ్ళదూరమునున్న ఒక స్టేషనులో అయన అరెస్టు చేయబడెను. బండి స్టేషనులో ఆగగానే రామదేవుగారి బండికి ప్రక్కబండిలో కూర్చుండియుండిన పోలీసులు జలో స్టేషనులోనికి ప్రొఫెసర్ గారిని అరెస్టుచేసిరి. లారీని తెప్పించి పోలీసులు యిచ్చటికి తెచ్చిరి. అసమయమున ప్రదర్శనము గావించిన ఆరుగురు కలకత్తాపైకులు అరెస్టుచేయబడలేదు. ఈ రైలుబండిలో నే క్లాసులో స్త్రీలుగా నుండిన లాలా హరిరామ్‌గా రుండిరి ఈ యువయు, మరికొందరును సభకు వెళ్లుచున్నరని యూహింపబడినవి. కాని వారిని పోలీసులు పట్టుకొనలేదు.

సర్ దోరబు తాతాగారి మరణము

జర్మనిలో మృతినొందుట

లండను జూన్ 3:—

సర్ దోరబు తాతాగారు నేడు జర్మనీలో బాడ్‌కిసింజెను ఆరోగ్యస్థానమునందు హృదయవ్యాధి మాగిపోవుటవలన మృతినొందిరి. అప్పుడు డాక్టరు పటేలుగారు తాతాగారి దగ్గిరనేయుండిరి. తాతాగారు ఆరోగ్యమునకై మే నెల 3వ తేదీని యిచటికి వచ్చిరి.

విఠల్‌భాయిపటేలుగారు

వాటను బోవుట

బొంబాయి కొట్లాటలగూర్చి చెప్పుట

వ్యాన్సు, జూన్ 3:—

ప్రపంచమంతయు ఇండియానుగూర్చి సత్యము ప్రకటించుటయు నా యొక్క దేశము అని వి. జె. పటేలుగారు పేర్కొనవలె ప్రతిజ్ఞము యిచట జరిగితే నేను ప్రతినిధుల సద్భావము కలిగి పటేలుగారు ఆరోగ్యము జనమునకు యిచటికి వచ్చిరి. వీరు ఇంగ్లాండు, పర్యాటన అమెరికా దేశములకు వెళ్లుదురు. బొంబాయి కొట్లాటల విషయమై జాతులమధ్య బ్రిటిషు

వారు వైషమ్యములు కల్పించుచున్నందువలనే కలుగుచున్నవని ఇండియావిషయమున ఫెడరలువిధానము కాదని కాని యిండియా యొక్క నిజముగ పట్టిన సభలందుటని తెచ్చిపెట్టి బంధింపరాదనిరి.

గుజరాతు రాష్ట్రము

బుల్లెటినులను పెదజల్లినందుకు అరెస్టు

అహమ్మదాబాదు, జూన్ 3:—

ఇచ్చట జరిగిన స్వదేశీ ప్రదర్శనములో కాంగ్రెసు బులెటినులను పెదజల్లినందుకు జాతాపాతకూర్ అను యువకుని నేడు ఉదయము అరెస్టుచేయుబడెను.

స్వదేశీసభవారి ఆస్తి జప్తు వేలము ఆగిపోవుట

అహమ్మదాబాదు, జూన్ 3:—

ప్రభుత్వమువారిచే అక్రమసంఘమని నిషేధింపబడిన స్వదేశీసభవారి వస్తువులు, స్వదేశీ వస్త్రములు జప్తుచేయబడెను. నేడు శుక్రవారపుపేటలో వాటి వేలము వేయబడెను; వానిలో కొంతభాగమునకు 3ూ రూపాయలు వచ్చెను. తక్కినవానికి వేలము అపుచేయుబడెను.

సం॥ రాష్ట్రము

స్వామి సంపూర్ణానందగారి నిరశనవ్రతము

అధికారుల కౌశిల్యమునకు అసమ్మతి తెలుపుటకు గాను

కాశి, జూన్ 2:

ఒక సి తరగతి రాజకీయ ఖైదీయెడల చెరసాలాధికారులు కౌశల్యము వహించినకారణమున స్వామి సంపూర్ణానందగారు, సంయుక్తరాష్ట్రములలో పేరు విఖ్యాతి కాంగ్రెస్ ప్రముఖుడు నిరశనవ్రతము బూనెనని మే 30 తారీఖున రాయిబెరల్లి చెరసాలనుండి విడుదల చేయబడిన ఒక రాజకీయఖైదీ తెలుపుచున్నాడు.

మే 29 తారీఖున సంపూర్ణానందగారు నిరశనవ్రతము నవలంబించిరని చెప్పబడినది. రాయిబెరల్లిజిల్లా మేజిస్ట్రేటు మే 31 తారీఖున చెరసాలకుపోయి మాడగా సంపూర్ణానందగారు నిరశనవ్రతము చాలించెనట. ఆ సామంత్రి తర్వాత సి తరగతి రాజకీయఖైదీ అధికారులు కతిరము గా చూచుటచేత తిరిగి అయన నిరశనవ్రతము బూనెను. మే 30 తారీఖు నాటికి అయన దానిని పరిసమాప్తి చేయలేదు.

ఆంధ్రరాష్ట్రీయ సభ అరెస్టులు

దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులు గారు మున్నగువారలు ౧౩ గ్గురు అరెస్టు చేయబడిరి

గుంటూరు, జూన్ 3:—

క్రిందివారు నేడుదయము అరెస్టుచేయబడిరి. రేపు జరుగనున్న ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు సభ ఆహ్వాన సంఘాధ్యక్షులను కారణమున వీరు అరెస్టుచేయబడి సబుజెయిలులో నుంచబడిరి, ఇంక కొందరు అరెస్టు చేయబడుదురని తెలియుచున్నది. (౧) కొండా వెంకటప్పయ్య పంతులుగారు (౨) నేతి వెంకట చలపతిరావుగారు (౩) సద్దివెంకట రంగయ్యగారు (౪) నేతి శివయ్యగారు (౫) భాగవతుల సుబ్బరామయ్యగారు (౬) చావలి సూర్యనారాయణగారు (౭) మాడభూషి వేదాంతం నరసింహాచార్యులుగారు (౮) ఎన్. వి. వీర్ నరసింహంగారు, (౯) కోపల్లి రామచంద్రరావుగారు (౧౦) బొడ్డపాటి సుబ్బారావుగారు (౧౧) వింజమూరి అనంతాచార్యులుగారు (౧౨) ఇ. భ్యాల సీతా మహాలక్ష్మిగారు (౧౩) శ్రీకాకుళం పట్టాభిరామ గుప్తగారు.

పై నునుగ్గురు సభకు ప్రతినిధులను కారణమున నిర్బంధమునందు నుంచబడిరి

శిక్షలు

రెండు వారములనుండి సబుజెయిలులో నుంచబడిన ముగ్గురు వాలంటీర్లు దర్భా రామమూర్తిగారు మరియిద్దరు, క్రిమినల్ లా సవరణ చట్టము ౧౭ [౧] ప్రకారము సబుమేజస్ట్రేటు గారిచే ఒక్కొక్కరికి ౬ నెలలు శిక్ష, రూ. ౨౫ జుర్మానా విధించబడిరి

కుమార మహారాజసింగుగారు

దక్షిణాఫ్రికా యేజంటుగా నియమింపబడుట

జూలై నెల ౧౩ తేదీని బొంబాయినుండి బయలుదేరుదురు

సిమ్లా, జూన్ 2:—

యునాయిటెడ్ ప్రావిన్సెస్ వారు కుమార మహారాజసింగుగారు దక్షిణాఫ్రికాలో యింపీరియల్ ఏజెంటుగా నియమింపబడిరి. వీరు జూలై నెల ౧౩వ తేదీని బొంబాయినుండి బయలుదేరుదురు.

బ్రిటిషు మంత్రివర్గము ఇండియా

మూడు విధములగు ఆలోచనలు

ఫెడరలు విధానము వచ్చుటకు మూడేండ్లు పట్టును

సిమ్లా, జూన్ 8:—

రాజకీయ పరిస్థితులగూర్చి యిచట ఆలోచనలు పలువిధములగా నున్నవి. ప్రభుత్వమువారు కాంగ్రెసు సలహా సంఘమును ఇండియాలోతిరిగి సమావేశపరచుటకు ఉద్దేశింపలేదని తెలియుచున్నది. ప్రభుత్వమువారు ఎట్టి నూతన రాజ్యాంగ విధానములను సూచింపనున్నారో వాటిని గూర్చి బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధులతో గలసి ఆలోచించుటకు వైస్రాయిగారు ఎంచుకొనుచుండెడి కొందరు సభ్యులను మాత్రము లండనకు ఆహ్వానించెదరు.

బ్రిటిషు రాజకీయ రంగములందు ఇండియాను గూర్చి త్రివిధములగు అభిప్రాయములు గలవు. (౧) కన్సర్వేటివ్ ఇండియాకమిటీవారు కామన్సు సభలోనుమారు ౨౦౦ గలవరము వెంటనే రాష్ట్రీయ స్వాతంత్ర్యము నొసంగునట్టి చట్టము కామన్సు సభలో ప్రవేశపెట్టవలెనని హెయిల్షాము ప్రభువుగారిని తొందరచేయుచున్నారు.

మితవాదుల నాకర్షించు విధము

(౨) రెండవతెగవారి సూచన ఇండియా ప్రభుత్వమువారికి నచ్చినది. రాష్ట్రీయ స్వాతంత్ర్యము కేంద్రప్రభుత్వమునందు ద్వంద్వవిధానము ను అమలుజరుపుచు ఫెడరలు విధానము రెండు మూడేండ్లలో ఒసగునట్లు కోరుచూచించుచున్నారు. ఇట్లుచేసినచో ఎక్కువమంది మితవాదుల నాకర్షింపవచ్చునని ఇండియాప్రభుత్వమువారు దలంచుచున్నారు

మూడవతెగ గాంధిగారిని విడుదలచేయ గోరునది. సర్ హెర్బర్టు శామ్యూలుగారు వీరికి నాయకులు కాని మంత్రివర్గమునందు వీరిని బలపరచువారెవ్వరును లేరు లోధియను ప్రభువుగారు ఇండియా పరిస్థితులనుగూర్చి తెలిపిన నివేదిక సర్ హెర్బర్టుగారికి అనుకూలముగనే యుండవచ్చును గాంధిగారు శాసనోల్లంఘనమును ఎట్టిపరిస్థితులలోను విరమించినగాని వారితో రాయభారము నడుపుటకు బ్రిటిషువారెవ్వరు అంగీకరింపరు. గాంధీతో ఆట్టిసూచన చేయగల ధీరుడగపడడు. అందుచే సర్ హెర్బర్టుగారి సూచనకు సహాయములేకయున్నది.

మహమ్మదీయ ప్రాతినిధ్యము

మార్గనాల్డుగారు వాగ్దానముచేసిన సాంఘికసమస్యా పరిష్కారమునకై యిటాలోపుగ ఆలోచించుచున్నారు. కేంద్రరాష్ట్రీయ శాసనసభలయందు మహమ్మదీయులకు ఎన్నిస్థానము లుండవలెనని మాత్రము వారునిర్ణయించెదరు.

ప్రభుత్వమువారి మిత్రులగు మహమ్మదీయులకు ఎంతసహాయమైనను చేయువలెను. వారు మతము లంగీకరింపుటయే మంచిదని బొంబాయి గవర్నరుగారు మాత్రము సూచించిరి మద్రాసులు ఒట్టావా సభకు పోవులోపుల యీవిషయము పరిష్కరింపబడును. పంజాబు బెంగాలు రాష్ట్రముల విషయము మహమ్మదీయ అతివాదుల వరతులలకు వారంగీకరింతురని నమ్మవీలులేదు.

ప్రకటన

యం. ఆర్. సిద్ధరామయ్య యమ్. ఆర్. సి. హెచ్. యస్. (లండన్) సెక్రటరి ప్రొవిన్షియల్ సర్వేఆఫీసు నం॥ ఘు॥ నిజాము వ్యవసాయశాఖ హైద్రాబాదు [దక్కను]

౧౯౪౧ జూన్ (అమర్దాదు) హైద్రాబాదులో ఫలముల సర్వేసంగిసిన తర్వాత పరిసర ప్రేరోడ్డు, పోలీసుస్టేషన్‌వద్ద పాయిరుహౌసు కల్పనా వ్యాపారమును మొదలు ప్రారంభించి, తోటల నిమిత్తమై యిక్కడ విత్తనములను పొందుచు, ప్రకృతి అలంకారమునకు తగిన తోటలు నిర్మించుచు, బాగు పరిశీలించి నమువంటి కూరగాయలు, పుష్పముల విత్తనము, మొక్కలు మొదలగునవి తోటలాఘువు యుచితముగ పొందవచ్చును.   ౧౯౪౧

REG No N 45

RegNo.M.2185

గోలకొండ పత్రిక

త్రూపుబజారు హైదరాబాదు దక్కను.

సంవత్సరము చందా

[illegible]

విడి ప్రతిక ౦-౧-౦

Printed and published by G.Rama krishna Reddy at the Golconda power Press, Hyderabad ... Editedby K.Balakrishna Reddy